


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162


GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 334 | ఆదివారం 30 - 11 -2025 | పేజీలు : 12 | వెల-3

# రాజధాని రైతుల నుంచి డబ్బులు డిమాండ్

సిఆర్‌డిఏ అధికారులతీరుపై మండిపడ్డ సిఎం

కఠిన చర్యలు తీసుకుంటామని గట్టిగా హెచ్చరిక

మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్లు

మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు

2లో

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. వారు జెఎసిగా ఏర్పడి ప్రభుత్వంతో సంప్రదింపులకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం అని చంద్రబాబు చెప్పారు.. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది.



# కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్దుతో డికె భేటీ

ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు

2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి

2లో

కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించారు. అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్ధరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లాడుకున్నట్టు సమాచారం. ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి

## అమరావతి అంతులేని కథ..

### చంద్రబాబుపై అంబటి రాంబాబు ఫైర్



అమరావతి భూసేకరణపై మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు

చంద్రబాబు అధికారంలోకి రాగానే భూముల ధరలు తగ్గాయన్న అంబటి

రాజధాని పేరుతో చంద్రబాబు దోచుకుంటున్నారని ఆరోపణ

2లో

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విస్తరణ కోసం ప్రభుత్వం మరోసారి భూసేకరణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. అమరావతి కథ ఒక అంతులేని కథలా మారిందని ఆయన ఎద్దేవా చేశారు.

# కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

2లో

రెండు కార్లు ఢీకొని ఐదుగురు మృత్యువాత

ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి

మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన

మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు

కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు

# కెసిఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు



కొందరు మూర్ఖులు కనిపించడం లేదంటున్నారు

కెసిఆర్‌ది దొంగదీక్ష అన్న వారికి ఉద్యమం ఏంతెలుసు

కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

# దూసుకొస్తున్న దిత్వా తుఫాన్

అధికారులతో హోంమంత్రి సమీక్ష

అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

2లో



# ఏపీకి కొత్త సీఎస్..

## 2026 మార్చి నుంచి బాధ్యతలు

ఏపీ తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్

2026 మార్చి 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ

ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్‌కు మూడు నెలల పదవీకాలం పొడిగింపు

పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరో ఉత్తర్వు

2లో




## శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

వరదలకు ఇప్పటికే 123మంది మృతి

మరికొందరి ఆచూకీ గల్లంతు

దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన

దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా.. అనేక మంది



2లో






# ఉద్యమాన్ని మలుపు తిప్పిన దీక్ష..

# నేడు బీఆర్ఎస్ దీక్షాదివస్

## పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు..

ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు



తెలంగాణ నాయకుల దిష్టి వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న పవన్ కల్యాణ్

70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్

పవన్ కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో

# కర్ణాటకలో మళ్లీ రాజకీయ సెగ

వచ్చిన తర్వాత, ఎవరు రాష్ట్రానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్టానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్దారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయంలో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యనించారు. అయితే, అదే సమయంలో పార్టీ హై కమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పుకొస్తున్నారు. దీంతో ఈ ఇప్పుడు ఈ అంశం మీద అందరి దృష్టి పడింది. మరోవైపు, ఢిల్లీలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో స్ట్రాటజీ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఇరువురు నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం కర్నాటక రాజకీయాల్ని కొత్త మలుపు తిప్పవచ్చు. దీంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కెసి వేణుగోపాలు ఆదేశంతో తాము ఇద్దరం భేటీ అయ్యామని డిప్యూటి సిఎం డికె శివకుమార్ చెప్పారు. తాము 2028 ఎన్నికల గురించి చర్చించామని సిఎం సిద్దరమాయ్య అన్నారు. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొం టోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు.

నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ÷నైల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

## దూసుకొస్తున్న దిత్వా తుఫాన్

నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాను నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత శనివారం సమీక్ష నిర్వహించారు. తుఫాను తీవ్రతను బట్టి ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రభావిత జిల్లాలను అలర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించాలన్నారు. రేపు, ఎల్లుండి ప్రకాశం, నెల్లూరు, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్ష సూచన ఉందని హోంమంత్రికి అధికారులు వివరించారు. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లతో అనిత ఫోన్లో మాట్లాడారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లను 24/7 కొనసాగించాలని ఆదేశించారు. విపత్తుల సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళల్లో ఉండే వారిని గుర్తించి ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే ప్రజలను సహాయక శిబిరాలకు తరలించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. విరిగిన చెట్లు తొలగించడం , విద్యుత్తు అంతరాయం జరిగితే పునరుద్ధరణ పనులు వెంటనే జరిగేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న పుడు వీలైనంత వరకు ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని హోంమంత్రి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బలమైన ఈదురుగాలుల వీచేప్పుడు చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండవద్దని ప్రజలు హోంమంత్రి అనిత కీలక సూచనలు చేశారు.

## ఏపీకి కొత్త సీఎస్.. 2026 మార్చి నుంచి బాధ్యతలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది. మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.

## పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు.. ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు

తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌కు 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రి కాలేరని, ఆయన ఒక ప్యాకేజీ స్టార్ అని విమర్శించారు. తమ దిష్టి తగిలితే పవన్ కల్యాణ్ గెలిచేవారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తెలుగుదేశం పార్టీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తెలంగాణ నాయకుల నరదిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కల్యాణ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే నిజమైతే, ఇతరులు బాగుపడవద్దనే ఉద్దేశం తెలంగాణ వారికి ఉంటే ఆంధ్ర వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో వ్యాపారాలు చేసుకునేవారా అని ప్రశ్నించారు. నీటిపారుదల, నిర్మాణం సహా వివిధ రంగాల్లో ఆంధ్ర వాళ్లు ఉన్నారని, తాము ఒక్క మాట కూడా అనడం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్?కు ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా అన్నారు. ఆయన ఉండేది, వ్యాపారం చేసుకునేది మాత్రం తెలంగాణలోనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ నాయకులది నరదిష్టి అయితే ఆయన హైదరాబాద్‌లో ఆస్తులు ఎందుకు కొనుగోలు చేశారని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో ఉన్న ఆస్తులను అమ్ముకుని విజయవాడలో ఉండాలని సవాల్ చేశారు. తాను కూడా పవన్ కల్యాణ్ అభిమానినేనని, అందుకే ఆయన ఓజీ సినిమా ఫ్లాప్ అయినా నిర్మాత నష్టపోకూడదనే ఉద్దేశంతో రూ.800 పెట్టి టిక్కెట్ కొనుగోలు చేశానని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన తప్పుగా మాట్లాడారు కాబట్టి అది తప్పని చెబుతున్నానని వ్యాఖ్యానించారు.

## స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో భారీ మోసం ముఠాను అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరుతో భారీ మోసాలకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ముంబయిలో ఇద్దరిని అరెస్టు చేయగా.. వారిలో ప్రధాన నిందితుడు రవికుమార్‌తో పాటు మ్యూల్ బ్యాంక్ అకౌంట్లు సమకూరుస్తున్న శివేంద్ర అశోక్ సింగ్ ఉన్నారు. హైదరాబాద్‌కు చెందిన వ్యక్తికి ట్రేడింగ్ పేరుతో రూ.12.30 లక్షలు మోసం చేసినట్లు సమాచారం.

నిందితులపై దేశవ్యాప్తంగా 12 కేసులు ఉన్నట్లు గుర్తించారు. నిందితుల విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వీరిని వలపన్ని పట్టుకున్నారు.

# ఉద్యమాన్ని మలుపు తిప్పిన దీక్ష..నేడు బీఆర్ఎస్ దీక్షాదివస్

'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో' అనే నినాదం ఇచ్చి, తెలంగాణ ఉద్యమ జ్వాలను ఉవ్వెత్తున రగిలించి నేటికి పదహారేండ్లు. 11 రోజుల కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఫలించి, కేంద్రం దిగివచ్చి డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు ప్రకటన చేయించిన మరుపురాని రోజు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గతిని మార్చి, చరిత్రను మలుపుతిప్పిన నాటి ప్రత్యేక పోరాట జ్ఞాపకాలను 'దీక్షా దివస్' వేదికగా మరోసారి నెమరేసుకోవాలని గులాబీ పార్టీ సంకల్పించింది. ఈ అపూరువ సందర్భాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వాడవాడలా గులాబీ జెండాలతో అలంకరించింది. బీఆర్ఎస్ ఆఫీసులను పార్టీ జెండాలు, కేసీఆర్ ఫ్లెక్సీలతో ముస్తాబు చేసింది. గులాబీ వర్ణపు విద్యుత్తుకాంతులద్ది అట్టహాసంగా జరుపుకొనేందుకు సర్వం సిద్ధంచేసింది. 'ఔర్ ఏక్ దక్కా తెలంగాణ పక్కా..' అంటూ ప్రతి తెలంగాణ బిడ్డ నోటి నుంచి ప్రతిధ్వనించిన నినాదాన్ని గుర్తు చేసుకుంటూ, ప్రత్యేక రాష్ట్ర సాధనకు మార్గం సుగమమైన ఘట్టాలను నెమరువేసుకునేందుకు ప్రజలు సైతం ఉద్యమ స్ఫూర్తితో సిద్ధమయ్యారు. కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరుల స్తూపానికి నివాళి అర్పిస్తారు. కాగా, దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఉద్యమ ఘట్టాలను గుర్తు చేస్తూ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో బీఆర్ఎస్, కేసీఆర్ పాత్రను గుర్తు చేసేలా రూపొందించిన డాక్యుమెంటరీని కేటీఆర్ విడుదల చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

**కోకాపేటలో కాసుల వర్షం.. ఎకరం భూమి రూ.151 కోట్లు**

జిల్లా కేంద్రాల్లోనూ కార్యక్రమాలు దీక్షా దివస్ ఏర్పాట్లకు సంబంధించి అన్ని జిల్లాల్లోనూ సన్నాహక సమా వేశాలు నిర్వహించారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లా కేంద్రాల్లో జరిగిన సన్నాహక సమావేశాల్లో కేటీఆర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ ఉద్యమ చరిత్ర, రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషిని కొత్త తరానికి చాటి చెప్పేందుకు యూనివర్సిటీలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లోనూ 'దీక్షా దివస్'ను నిర్వహించనున్నారు. కేసీఆర్ కటౌట్లకు పాలాభిషేకాలు: జిల్లా కేంద్రాల్లో తెలంగాణ ఉద్యమ ఘట్టాలకు సంబంధించిన ఫొటో ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఫొటోలను తెలంగాణ భవన్ నుంచి పంపించారు. కార్యక్రమం ప్రారంభంలో కార్యకర్తలు పార్టీ అధినేత కేసీఆర్ కటౌట్లకు పాలాభిషేకాలు చేస్తారు. తెలంగాణ భవన్‌లో జరిగే 'దీక్షా దివస్'ఏర్పాట్లను మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం పరిశీలించారు.

**అసలేం జరిగిందంటే..** తెలంగాణ సాధన కోసం సిద్దిపేటలో ఆమరణ దీక్ష చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. 2009 నవంబర్ 28న హైదరాబాద్ నుంచి బయలుదేరి కరీంనగర్‌కు చేరుకున్నారు. అక్కడి తెలంగాణ భవన్‌లో రాత్రి బసచేశారు. 29వ తేదీన 'జై తెలంగాణ' నినాదాలతో తెల్లారింది. కరీంనగర్ పట్టణాన్ని పోలీసులు నిర్బంధించారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కేసీఆర్ ఇంటి నుంచి బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. పోలీసులు కేసీఆర్‌ను చుట్టుముట్టారు. ఉద్యమశ్రేణులు వలయాలు.. వలయాలుగా కేసీఆర్‌కు రక్షణ కవచంగా నిలిచి పోలీసులను ప్రతిఘటించాయి. దీంతో తాత్కాలికంగా పోలీసులు వెనక్కితగ్గారు. సిద్దిపేటలోని ఆమరణ నిరాహార దీక్షాస్థలికి బయలు దేరిన కేసీఆర్ వెంట వేలాది మంది ఉద్యమకారులు కరీంనగర్ నుంచి నడిచేందుకు సిద్ధమయ్యారు. అయితే ఎక్కడివారిని అక్కడే కట్టడి చేసేందుకు పోలీసులు వారి వాహనాల టైర్లలో గాలి తీసేశారు. హైదరాబాద్, వరంగల్ వైపు నుంచి వచ్చే వందలాది వాహనాలను అలుగునూర్ చౌరస్తాలో నిలిపివేశారు. వేలాది మందిని దారిమళ్లించారు. అలుగునూర్ చౌరస్తాలో మూడు చెక్‌పోస్టులు పెట్టిమరీ పోలీసులు రోడ్లను బ్లాక్ చేశారు. బ్రిడ్జి ముందు రెండు చెక్‌పోస్టులు పెట్టి కార్యకర్తలు, నాయకుల వాహనాలను కట్టడి చేశారు. సిద్దిపేటలోని ఆమరణ నిరాహార దీక్షాస్థలికి వేలాది మంది ఉద్యమకారులు కరీంనగర్ నుంచి కేసీఆర్ వెంట నడిచేందుకు సిద్ధమయ్యారు. ఎక్కడివారిని అక్కడే కట్టడి చేసేందుకు పోలీసులు వారి వాహనాల టైర్లలో గాలి తీసేశారు. హైదరాబాద్, వరంగల్ వైపు నుంచి వచ్చే వందలాది వాహనాలను అలుగునూర్ చౌరస్తాలో నిలిపివేశారు. వేలాది మందిని దారిమళ్లించారు. అలుగునూర్ చౌరస్తాలో మూడు చెక్‌పోస్టులు పెట్టిమరీ పోలీసులు రోడ్లను బ్లాక్ చేశారు. బ్రిడ్జి ముందు రెండు చెక్‌పోస్టులు పెట్టి కార్యకర్తలు, నాయకుల వాహనాలను కట్టడి చేశారు. కరీంనగర్ పట్టణంలో ఎడమవైపు ఉన్న కేసీఆర్ కాన్వాయ్‌ను సుభాష్‌నగర్‌లో కుడివైపునకు మళ్లించారు. అన్ని వాహనాలను పక్కకు తప్పించి ఓవర్‌టేక్ చేసి కేసీఆర్ వాహనంతోపాటు పోలీసు సిబ్బంది వాహనాలను మానేరు వంతెన దాటించారు. కేవలం రెండు వెహికిల్స్, ఆ తరువాత కేసీఆర్ వాహనం, ఆ వెనుక పోలీసు వాహనాలు మాత్రమే ఉన్నాయి.

**కొత్త జంటలకు షాక్.. ఇప్పట్లో పెళ్లి ముహూర్తాలు లేనట్టే.. కారణం ఇదే..**

వరంగల్ మీదుగా ఖమ్మం అలుగునూర్ చౌరస్తా నుంచి కేసీఆర్‌ను అరెస్టు చేసి బస్సులో ఎక్కించిన తర్వాత, ముందు వెనుకా పదుల సంఖ్యలో పోలీసు వాహనాలు బయల్దేరాయి. 'సిద్దిపేట ఆమరణ నిరాహార దీక్షకు వెళ్తున్న కేసీఆర్‌ను పోలీసులు అరెస్టు చేశారు' అనే విషయం తెలంగాణ అంతటా దావానలంలా వ్యాపించింది. కరీంనగర్, వరంగల్ రహదారి క్షణాల్లో వందలాది మంది రోడ్లు ఎక్కేందుకు సిద్ధం అవుతున్నారనే విషయం తెలుసుకొని ముందే వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పోలీసులు రోడ్లకు ఇరువైపులా రోప్‌పార్టీలతో కంట్రోల్ చేశారు. ఉస్మానియా, కాకతీయ సహా విశ్వవిద్యాలయాలు, విద్యాలయాలు ఉద్యమంలోకి దిగాయి. ఆమరణదీక్ష చేపట్టిన కేసీఆర్‌ను ఖమ్మం సబ్‌జైల్ నుంచి ఖమ్మం దవాఖానకు, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. నిమ్స్‌లో ఆరోగ్యం క్షీణిస్తున్నా, డాక్టర్లు హెచ్చరిస్తు న్నా.. కేసీఆర్ పచ్చిగంగ కూడా ముట్టలేదు. ప్రాణంపోయినా సరే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే తీరుతానని శపథం పట్టారు. మరోవైపు, నవంబర్ 29వ తేదీ నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులు తెలంగాణ అగ్నిగుండమైంది. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులను ప్రజలు తిరగనీయని అనివార్యతను తెలంగాణ సృష్టించింది. కేసీఆర్ తెగింపు.. ప్రాణత్యాగానికైనా వెనుకాడని పట్టుదల, ఉవ్వెత్తున రగులుతున్న తెలంగాణ ఉద్యమానికి ఢిల్లీ వణికింది. ఫలితంగా నాటి కేంద్ర హోంమంత్రి చిదంబరం 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నాం' అని ప్రకటించారు. ఆ తర్వాత సమైక్యవాదుల రాజీనామాలతో మళ్లీ మొదటికి వచ్చినా.. ఢిల్లీ పెద్దలు యూటర్న్ తీసుకున్నా.. తెలంగాణ ప్రజలు పట్టు వదలలేదు. తప్పనిసరి పరిస్థితిలో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను పూర్తిచేసింది. 2014 జూన్ 2ను తెలంగాణ ఆవిర్భావ దినంగా ప్రకటించింది. ఇలా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు కేసీఆర్ దీక్ష ఊపిరిగా పనిచేసింది.

## రజాధాని రైతుల నుంచి డబ్బులు డిమాండ్

నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించానని అన్నారు. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం అన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు. రైతులకు సంబంధించిన ప్రతి పనికి సిఆర్‌డిఎ అధికారులు డబ్బులు డిమాండ్ చేయడంపై విచారణ చేయిస్తాం అన్నారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమిని త్యాగం చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తారా అని మండిపడ్డారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది నాటికి అమరావతి నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది.. రాజధాని ప్రాంతంలో కాకుండా మిగిలిన ప్రాంతాల్లో లేఔట్స్ కి త్వరలోనే అనుమతి ఇస్తాం.. క్యాపిటల్ గెయిన్సు కు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందన్నారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించాం.. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది.. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తాం.. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం.. త్వరలోనే ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తామని సూచించారు.

## అమరావతి అంతులేని కథ.. చంద్రబాబుపై అంబటి రాంబాబు ఫైర్

చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిలో భూముల ధరలు పడిపోయాయని వ్యాఖ్యానించారు. రాజధాని పేరుతో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఇప్పటికే రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాల భూములు త్యాగం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ భూములతో కలిపి మొత్తం 50 వేల ఎకరాలతో ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నిర్మిస్తానని గతంలో చంద్రబాబు ప్రగల్భాలు పలికారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ భూసేకరణకు ఎందుకు సిద్ధమవుతున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల అమరావతి రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణంపై స్పష్టత ఇవ్వకుండా, పదేపదే భూసేకరణ అనడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వ తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రమాదం సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.

## కెసిఆర్ ఎప్పడు రావాలో అప్పడే వస్తారు

కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారని.. గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొందరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాథను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని.. ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు.. విలన్లు కౌరవులు అని.. అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు... విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు... శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ సృష్టించిందన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచివేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హీరోలను విలన్లుగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం మీద కుట్ర జరిగిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను బాంబులు పెట్టి కూల్చివేసే ప్రయత్నం జరిగిందన్నారు. గులాంల ఎగురులాట కొంత కాలమే... వచ్చే కాలమంతా గులాబీలదే అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శ్రీలంక ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమమంతటా అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాను 123 మందికి పైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీశాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతో మంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయనియని తెలిపింది. 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ తెలిపారు. పోలీసులు, అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నా యన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.

## ఏకగ్రీవం జాబితాలో మరో గ్రామం


సర్పంచ్ ఏకగ్రీవంలో మరో గ్రామం చేరింది. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామస్థులు ఏకగ్రీవానికి మొగ్గుచూపారు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచిగా వెంకటయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధి కోసం రూ.51.30 లక్షలు సొంత నిధులు సమకూరుస్తానని ఆయన గ్రామస్థుల ఎదుట అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆ మొత్తాన్ని గ్రామంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి వినియోగించాలని గ్రామపెద్దలు తీర్మానించినట్లు సమాచారం. వాస్తవానికి ఇక్కడ మూడో విడతలో ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే, గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# దూసుకొస్తున్న 'దిత్వాహ్' తుపాన్..

## ఏపీలోని ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్.. మూడ్రోజులు జాగ్రత్త..

**ఏపీని వర్షాలు వీడడం లేదు.. ఈనెల ప్రారంభంలో మొంథా తుపాను హడలెత్తించగా.. ఇప్పుడు 'దిత్వాహ్' తుపాను రాష్ట్రంవైపు దూసుకొస్తుంది. ప్రస్తుతం 'దిత్వాహ్' శ్రీలంకలో బీభత్సం సృష్టిస్తోంది.**

నంద్యాల రూరల్ నవంబర్ 29 (నంది పత్రిక): దీని ప్రభావంతో అక్కడ వివిధ ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం ఈ తుపాను భారత్ వైపు మళ్లింది.. భారత వాతావరణ విభాగం (%×వీణ%) తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయానికి చెన్నైకి సమీపంలో వెళు ్తందని, తరువాత తీరం వెంబడి ప్రయాణించి సముద్రంలోనే బలహీనపడొచ్చునని అంచనా వేస్తుంది. నైరుతి బంగాళాఖాతంలో 'దిత్వాహ్' తుపాను కొనసాగుతుంది. భారతదేశంలోని కార్తైకల్‌కు 220 కిలోమీటర్ల దూరంలో, పుదుచ్చేరికి 330, చెన్నైకి 430 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉంది. గడిచిన ఆరు గంటల్లో ఏడు కిలోమీటర్ల వేగంతో తుపాను కదిలింది. ఇది ఉత్తర-వాయవ్య దిశగా కదులుతూ 30వ తేదీ తెల్లవారుజాములోగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా (ఏపీ) తీరాలను సమీపించే అవకాశముంది. ఆదివారం రాత్రి తీవ్ర వాయుగుండంగా బలహీనపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. సోమవారం ఉదయానికి చెన్నైకి సమీపంగా వెళ్తుందని, తర్వాత తీరం వెంబడి ప్రయాణించి, సముద్రంలోనే బలహీనపడొచ్చని అంచనా వేసింది. శాటిలైట్ లైవ్ అంచనా ప్రకారం.. 'దిత్వాహ్' తుపాను ప్రస్తుతం శ్రీలంక భూ ప్రాంతం నుంచి తిరిగి నైరుతీ బంగాళాఖాతంలోకి వచ్చేసింది. సముద్రంలోకి తుపాను వచ్చిందంటే వేగం పుంజుకుంటుంది. ప్రస్తుతం తుపాను ఉత్తరం వైపుగా దూసుకొస్తుంది.. ఇది ఆదివారం ఉదయం 11.30 గంటలకు చెన్నైకి 126కిలో మీటర్ల దూరంలో ఉంటుందని అంచనా. ఈ తుపాను చెన్నైలో తీరందాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నప్పటికీ.. అది తిన్నగా ఏపీవైపు కదిలే అవకాశాలుకూడా ఉన్నాయి. ఈ కారణంగా ఏపీలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. 'దిత్వాహ్' తుపాను ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో దక్షిణ కోస్తా, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇవాళ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అదేవిధంగా




బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశంఉందని పేర్కొంది. ఆదివారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. తుపాను ప్రభావం చూపే అవకాశమున్న ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల యంత్రాంగాలను అప్రమత్తం చేసినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని వెల్లడించింది. డిసెంబర్ 2వ తేదీ వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. వచ్చే మూడ్రోజులు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ విభాగం సూచించింది.

# కోటప్పకొండ విశిష్టత



మంత్రాలయం నవంబరు29 (నందిదినపత్రిక ప్రతినిధి) త్రికూటాద్రి శ్రీత్రికోటేశ్వర స్వామి ఆలయం కోటప్పకొండ (గుంటూరు జిల్లా)కాకులు దూరని కారడవి అనే పదం మీరు వినే ఉంటారు. కానీ కాకులు వాలని కొండ గురించి ఎప్పుడూ విని ఉండరు. అవును ఈ కొండపై కాకులు వాలవు. సాధారణంగా కొండ ప్రాంతాలపై ప్రతి చెట్టుపై కాకులు కనిపిస్తాయి. కానీ గుంటూరు జిల్లా నరసరావుపేటకు సమీపంలో ఉన్న కోటప్ప కొండపై మాత్రం కాకులు వాలవు. దీనికి కారణం కాకులకు ఉన్నటువంటి శాపం ఆ స్థానికుల అభిప్రాయం. అసలు ఈ కొండపై కాకులు వాలక పోవడానికి కారణం ఏమిటి? ఈప్రశ్నకు సమాధానం తెలియాలి అంటే ముందుగా కోటప్ప కొండ చరిత్ర గురించి తెలుసుకోవాలి. కోటప్పకొండను త్రికోటేశ్వరాయలం, త్రికుటాద్రి అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఏదిశలో చూసినా రుద్ర శిఖరం, బ్రహ్మ శిఖరం, విష్ణుశిఖరం అనే మూడు శిఖరాలు దర్శనం ఇస్తాయి. అందుకే దీనిని త్రికుటాద్రి అని పిలుస్తారు. కోటప్ప కొండ గొప్ప శైవ క్షేత్రంగా కీర్తి పొందింది. మహాశివరాత్రికి ఘనంగా అభిషేకాలు, పూజలు జరుగుతాయి. ఇక్కడికి చుట్టుపక్కల గ్రామాల నుండి అనేక విద్యుత్ ప్రభలు వస్తాయి. కొండపై చతుర్ముఖ బ్రహ్మ ఆకృతి భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. ఈప్రధాన మండపంలో స్వామికి ఎదురుగా నందీశ్వరుడు ఒక పక్క వినాయకుడు మరొక ప్రక్క కుమార స్వామి, మధ్యలో మోద దక్షిణామూర్తి అయిన శివుడ్ని ఆరాధిస్తూ, సేవిస్తూ ఉన్న ఋషి పుంగవులు దర్శనం ఇస్తారు. ఎడమ ప్రక్క పద్మాసనం మీద ఉన్న ధ్యాన శివుడి విగ్రహం గల ధ్యాన మందిరం ఉంది. యాగశాల, నవగ్రహ మండపం కూడా ఉన్నవి. దక్షయజ్ఞం వల్ల సతీదేవి వియోగం తర్వాత పరమ శివుడు పిచ్చివాడై ముల్లోకాలు తిరుగుతుండగా ఆశివుడ్ని ఆకర్షించి, ఆశ్రయమిచ్చి, బాల దక్షిణామూర్తి రూపంలో 12 సంవత్సరాలు ధ్యాన నిమగ్నుడ్ని గావించిన స్థలమే ఈత్రికోటేశ్వ రాలయం. ఈక్షేత్రం మీద శివుడు తపస్సు చేస్తుండగా ఆనంద వల్లి అనే గొల్లభామ పాలు, తేనెలతో సేవించుచుండెను. శాలంకయ్య అనే రైతు శివుడు తపస్సు చేసే ప్రాంతానికి రావటంతో అతనికి బాలయోగి రూపంలో ఉన్న శివుడు కనిపించాడు. శివుడికి భక్తితో నమస్కరించి తనదగ్గర ఉన్న పండ్లను స్వామికి సమర్పించాడు. ఒకసారి గొల్లభామ శివుడ్ని సేవించ డానికి పాలను తీసుకు వెళ్తూ అలుపు వల్ల తట్టను, పాల కుండలను ఒక గట్టు మీద ఉంచి సమీపంలో ఉన్న చెట్టు పూలను కోస్తూ ఉండగా ఒక కాకి వచ్చి పాల కుండలపై వ్రాలి పాలను ఒలక బోయటంతో అది చూచి గొల్లభామ కోపంతో ఈప్రాంతంలో కాకులు ఉండకూడదు అని శపించెను. ఒకనాడు శాలంకయ్య శివుని వద్దకు వచ్చి తన యింటికి వచ్చి ఆతిధ్యం స్వీకరించమని వేడుకున్నాడు. అప్పుడు స్వామి అలాగే వస్తానని నువ్వు యింటికి వెళ్లమని చెప్పారు. గొల్లభామ గర్భవతై కొండకు రాలేకపోతున్నాను తండ్రీ, నీవే క్రిందకురా అని శివుడ్ని వేడుకొనెను. ఆమె మొర విని శివుడు గొల్లభామతో నేను క్రిందకు దిగునంత వరకు నీవు వెనుతిరిగి చూడరాదు అని అనగా, సరే అంటూ ఆగొల్లభామ పద ముందుకు నడుచుకుంటూ పోతూ ఉండగా సాంబశివుడు వెనుకగా బయలు దేరాడు. శివుని పాద ధాటికి కొండలు పగిలి భయానకం కలిగించగా, ఆగొల్లభామ వెనుకకు తిరిగి చూచినది. ఆమె చూడగానే పరమ శివుడు లింగ రూపంగా మారాడు. ఆగొల్లభామ శిల రూపంగా మారినది. ఆ సమయంలో శాలంకయ్య స్వామి ఆతిధ్యానికి ఇంకా రాలేదని కొండ మీదకు రాగా ఈ దృశ్యం కనబడింది. శాలంకయ్య ఆశ్చర్యపోయి చూస్తూ విలపిస్తుంటే శివలింగం నుండి ఈకొండ క్రిందకు కోటి ప్రభలు ఏపుడు వస్తాయో, అప్పుడు నేను కొండదిగి వస్తాను. అనే మాటలు వినిపించాయి. అప్పుడు శాలంకయ్య తన గ్రామం అయిన యలమందకు వచ్చి భక్తి శ్రద్ధలతో ఒక ప్రభను తయారు చేసి, దాని గురించి ప్రజలకు వివరించి, మీరు ప్రభలు కట్టుకొని స్వామి దగ్గరకు రమ్మని చెప్పడంతో అప్పటి నుండి ప్రభలు కట్టుకొని భక్తులు వస్తున్నారు. స్వామి వారి అనుగ్రహంతో కొండవీడుని జయించిన శ్రీకృష్ణదేవరాయులు కోటప్పకొండకు వచ్చి విలువైన కానుకలు సమర్పించి, నిత్య ధూప దీప నైవేద్యాలకు కొండ కావూరు అనే గ్రామాన్ని వ్రాసి యిచ్చాడు. ఇక్కడ గొల్లభామ ఆనందవల్లికి ఆలయం ఉన్నది. ఈ ఆలయమును, స్వామి వారి ఆలయమును శాలంకయ్య నిర్మించాడు. శాలంకయ్య అమ్మవారి ఆలయం కట్టించాలని అనుకున్నాడు. కాని. స్వామి వారు శాలంకయ్య కలలోకి వచ్చి సతీ దేవి వియోగంలో ఉన్న వాడిని, ఆమెకు గుడి కట్టించవద్దు అని చెప్పుటవలన అమ్మ వారి గుడి కట్టించలేదు. మహాశివరాత్రి, కార్తీక మాసం సమయాల్లో కోటప్పకొండ క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతుంది. శివుడు దక్షిణామూర్తిగా, బ్రహ్మచారిగా వెలిసిన ఈశిఖరంలో అమ్మవారి దేవాలయాలు ఉండవు. కాబట్టి ఇక్కడ పెళ్లిళ్లు కూడాజరగవు. పరమ శివుడు దక్షిణా మూర్తి స్వరూపంతో ఉన్న ఏకైక క్షేత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇదొక్కటే. ఇది నరసరావుపేటకి 12 కి.మీ. గుంటూరుకి 56 కి.మీ. దూరంలో ఉంది.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం



## రాష్ట్ర పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్

కర్నూలు నంది పత్రిక....కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం అని, ఆ మేరకు ఆస్పత్రిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తామని మంత్రి టి.జి.భరత్ తెలిపారు. శనివారం ఉదయం సర్వజన ఆసుపత్రిలో రూపాయలు 41 లక్షలు ఖర్చుతో ఆధునీకరించిన 4 గదుల పేయింగ్ బ్లాక్ ను పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ప్రారంభించారు. అనంతరం మంత్రి టి.జి.భరత్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ... కర్నూలు సర్వజన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం పేయింగ్ బ్లాక్ లో నాలుగు గదుల సముదాయాన్ని ఆధునికరించి ప్రారంభించామని , ఇందులో ఒకటి సూట్ రూము, మిగిలినవి మూడు ఏసీ గదులని , ఇవి కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో ఉన్నాయని, డబ్బులు చెల్లించి వినియోగించుకునే వారికి సౌకర్యంగా ఉంటాయని తెలిపారు. ఇంకా ఆస్పత్రిలో అవసరం మేరకు వివిధ విభాగాల్లో ఆధునిక పేయింగ్ బ్లాకులను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజ్ నుండి ఎంతోమంది ప్రఖ్యాత డాక్టర్లుగా దేశ విదేశాల్లో సేవలు చేస్తున్నారని తెలిపారు. వారి సలహాలు మరియు ప్రముఖ డాక్టర్లను ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో తీసుకొని వారి సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో ప్రముఖ వైద్యులు సేవలు అందిస్తూ ఉన్నందున మరియు మంచి సౌకర్యాలు ఉన్నందున ప్రక్క నున్న రాష్ట్రాల నుండి జిల్లాల నుండి వైద్య సేవలు పొందడానికి వస్తూ ఉంటారని వారికి అన్ని సేవలు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రెండు మూడు టర్మ్ లు పనిచేయగలిగితే గుజరాత్ ప్రభుత్వం లాగా ఆంధ్రప్రదేశ్ కూడా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ... నూతన పేయింగ్ బ్లాక్ మంత్రి అందించిన రూ. 41 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు ఉండటం వలన వీటిని ఐసీయూ లాగా కూడా వినియోగించుకోవచ్చని, డబ్బులు చెల్లించ గల వారికి అందుబాటులో ఉండే విధంగా చార్జెస్ ఉంటాయని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు...మాట్లాడుతూ ప్లేయింగ్ బ్లాక్ విషయం మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించి తమ టి.జి.వి సంస్థ నుండి సిఎస్ఆర్ ఫండ్స్ రూపంలో రూ 41 లక్షల నిధులు అందించి ప్రస్తుతం ఈ బ్లాక్ ఏర్పడడానికి మంత్రి భరత్ కారకులయ్యారని , మూడు నెలల లోపల ఈ పనులు పూర్తయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ , డిప్యూటీ సూపరిండెంట్ లక్ష్మీబాయి, సి ఎస్ ఆర్ ఎమ్ పద్మజ , ఆర్ ఎం ఓ వెంకటరత్నం ,డి సి హెచ్ ఎస్ జఫ్రుల్లా, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ , రఘునాథ్ రెడ్డి , జగదీష్ , ప్రదీప్ , ఏపీఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి, వారి సిబ్బంది పాల్గొన్నారు.




## మిస్టర్ అండ్ మిస్సెస్ వెర్మిలియన్ కార్డినల్.

మంత్రాలయం నవంబరు29 (నందిదినపత్రిక ప్రతినిధి) మిష్టర్ అండ్ మిస్సెస్ వెర్మిలియన్ కార్డినల్ పక్షి సౌత్ అమెరికాలో కనిపించే ఒక పక్షి జాతి (వెర్మిలియన్ కార్డినల్) యొక్క జంటను సూచిస్తుంది, లేదా ఒక కళాఖండం లేదా ఆర్ట్‌వర్క్ పేరు కావచ్చు. వెర్మిలియన్ కార్డినల్ పక్షుల గురించి,ఆవాసం: ఈ పక్షులు దక్షిణ అమెరికాలోని ఉత్తర భాగంలో, ముఖ్యంగా ఈశాన్య వెనిజులలో కనిపిస్తాయి. రంగు: మగ పక్షులు ప్రకాశవంతమైన ఎరుపు రంగులో ఉంటాయి, ఆడ పక్షులు ఎక్కువగా గోధుమ మరియు బూడిద రంగులో ఉంటాయి కానీ తల, రెక్కలు మరియు తోకపై కొంత ఎరుపు రంగు ఉంటుంది.

**ప్రత్యేకత:** ఈ పక్షులకు ఈకలు ఊడిపోయే కాలంలో, తలపై ఉండే ఈకలన్నీ ఒకేసారి ఊడిపోతాయి. ఈసమయంలో అవి పాంక్ రాక్ మొహాక్ లాగా కనిపిస్తాయి. కళాఖండాలుగా,

**కళాకారులు:** చాలా మంది కళాకారులు ఈజంట పక్షులు అందమైన పెయింటింగ్స్, కొల్లాజ్‌లు లేదా ఫోటోల రూపంలో సృష్టిస్తారు. ఉదాహరణకు, కొన్ని గ్యాలరీలు, ఎట్సీ వంటి వెబ్‌సైట్‌లలో ఈపేరుతో ఆర్ట్ ప్రింట్లు అందుబాటులో ఉన్నాయి. ఫొటోగ్రఫీ: ప్రకృతి ఛాయాచిత్రకారులు కూడా ఈజంట పక్షులను ఒక అందమైన చిత్రంగా బంధించి %-%మిస్టర్ అండ్ మిస్సెస్ వెర్మిలియన్ కార్డినల్" అని పిలుస్తారు.

## మీగ్రామీణ ప్రాంతాల గుండా నడుస్తూ, స్పష్టంగా కృత్రిమ మైన వస్తువు భూమిలో చిక్కుకున్నట్లు గమనిక...!

### మీరు దానిని ఎలా అంచనా వేస్తారు?

మంత్రాలయం నవంబరు29 (నందిదినపత్రిక ప్రతినిధి) జూలై 9, 2022న ల్యాండ్ అయిన తన ఫీల్డ్‌లో అవశేషాలను కనుగొన్న మిస్టర్ మైనర్స్‌కు ఇదే జరిగింది. ఆస్ట్రేలియన్ స్పేస్ ఏజెన్సీ నిర్వహించిన విశ్లేషణ ఇది స్పేస్ ఎక్సుకు క్యాప్సూల్‌లో భాగమని చూపిస్తుంది. తరువాతి రోజుల్లో సమీపంలో మరో రెండు ముక్కలు కనుగొన బడ్డాయి. అంతరిక్ష వ్యర్థాలు భూమిని తాకడం చాలా అరుదు, అయినప్పటికీ వస్తువులు ప్రతిరోజూ మన గ్రహంపైకి వస్తాయిబీ అత్యధిక భాగం వాతావరణంలో లేదా భూమిలో ఎక్కువ భాగాన్ని కప్పిఉంచే మహాసముద్రాలలో కాలిపోతుంది. ఇటీవలి సంవత్సరాలలో అంతరిక్షం లోకి పంపబడిన రాకెట్లసంఖ్య విపరీతంగా పెరిగినందున ఈ రకమైన దృగ్విషయం పెరగ డానికి,ఉద్దేశించబడింది. సూర్యుడు తన కారణంగా, దాని యొక్క దాదాపు నలభై ఉపగ్రహాలు వాతావరణంలోకి క్రాష్ అవడం చూసింది.

## మీరు ఇప్పటివరకు చేసిన అత్యంత శృంగారభరితమైన విషయం ఏమిటి?

మంత్రాలయం నవంబరు29 (నందిదినపత్రిక ప్రతినిధి) స్కూల్ క్రష్. 2002.నాసిక్ స్టేషన్‌లో దిగి, పీసీఓ కోసం వెతికాను మరియు నేను అతని నగరంలో ఉన్నానని చెప్పమని అతనికి కాల్ చేసాను. అతను ఆశ్చర్య పోయాడు, మరొక వైపు నిశ్శబ్దం. చివరగా 10 నిమిషాల్లో తనకు ఫోన్ చేయమని అభ్యర్థిస్తూ మాట్లాడాడు. సుదీర్ఘమైన 10నిమిషాలు అతను ఎలా స్పందిస్తాడో నాకు తెలియదు. అతను తన ఆఫీసు చిరునామాను నాకు ఇచ్చాడు, ఒకసారి చేరుకున్నాడు, కాఫీ మరియు అల్పాహారం తర్వాత అతను నన్ను తన ఫ్లాట్ వద్ద వేచి ఉండమని అడిగాడు (అతను ఇప్పటికే సగం రోజు దరఖాస్తు చేసుకున్నాడు). చివరకు అతనువచ్చినప్పుడు, అతని ఫ్లాట్ యజమాని ఆస్థలంలో ఒక అమ్మాయిని పొందడం కోసం అతన్ని తిట్టాడు. ఇది ఊహించని సందర్శన అని, ఇక ఎప్పటికీ జరగదని చాలా చక్కగా వివరించారు. నేను అతనితో మొదటిసారి డేటింగ్‌లో ఉన్నాను. నామొదటి బైక్ రైడ్, అతని భుజంపై తలపెట్టి నామొదటి సినిమా, అతనితో నామొదటి ఐస్‌క్రీం, అతనితో నామొదటి డిన్నర్. నామొదటి బస్ టికెట్ ఆయనే కొన్నారు. చలి ఎక్కువైందని నన్ను బలవంతంగా తన శాలువాను తగిలించినప్పుడు నామొదటి అయ్యో 13 ఏళ్ల తర్వాత మళ్లీ ఈఏడాది మాట్లాడుకున్నాం. మేము జనవరి 2018లో ఉత్తరాయణం కోసం అతని భారత పర్యటన సందర్భంగా కూడా సమావేశమయ్యాం చాలా అమాయకమైన శృంగారభరితమైన విషయం నేను ఎప్పుడూ ఆదరిస్తాను.

## చదువుతోపాటు క్రీడలు ముఖ్యం

**- మండల విద్యాశాఖ అధికారులు నాగరాజు, ఇనాయతుల్లా**





కొత్తపల్లి - నంది పత్రిక : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు చదువు చెప్పడంతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని మండల విద్యాశాఖ అధికారులు నాగరాజు ఇనాయతుల్లా తెలిపారు. శనివారం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మండల సాయి క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీల్లో ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయురాలకు త్రోబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలకు మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు క్రీడా పోటీల్లో పాల్గొనడం జరిగింది అన్నారు. క్రికెట్ క్రీడా ఎంపిక పోటీలకు రెండు టీములను ఏర్పాటు చేసి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. మండల స్థాయి నుంచి 16 మంది ఉపాధ్యాయులను ఆత్మకూరు డివిజన్ స్థాయిలో జరిగే క్రికెట్ క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయి టీంలో మండల విద్యాశాఖ అధికారి 1, పాఠశాల ప్రధానోపాధ్యాయులు 1, వ్యాయామ ఉపాధ్యాయులు 1, స్కూల్ అసిస్టెంట్లు లాంగ్వేజెస్ 3, నాన్ లాంగ్వేజెస్ 4, ఎస్ జి టి 7, సభ్యులు కలిసి మండల టీం గా ఎంపిక చేయడం జరుగుతుంది. అలాగే మహిళ ఉపాధ్యాయులకు త్రోబాల్ మండల టీమును కూడా ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు. మండల సాయి క్రీడా పోటీల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎమ్మిగనూరు మండల కారు ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి టి.జి.భరత్ మరియు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు నంది పత్రిక.. ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపంలో జరిగిన కారు ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి టి.జి.భరత్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఉదయం రాష్ట్ర పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కాజువాలిటీ విభాగాన్ని సందర్శించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపంలో జరిగిన ఘోర కారు ప్రమాద ఘటన లో గాయపడ్డ కర్ణాటక రాష్ట్ర కొల్లార్ జిల్లా బంగారు పేట వాస్తవ్యులు , ఒకే కుటుంబానికి చెందిన గంగమ్మ వయసు 55 సంవత్సరాలు మరియు చేతన్ కుమార్ వయసు 25 సంవత్సరాలు చికిత్స పొందుతున్న వారికి అందుతున్న చికిత్స వివరాల గురించి డాక్టర్ల తో అడిగి తెలుసుకున్నారు. వారికి అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. ఈ పర్యటనలో సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సి ఎస్ ఆర్ ఎమ్ పద్మజ , ఆర్ ఎం ఓ వెంకటరత్నం , డిసిహెచ్ఎస్ జఫరుల్లా, సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.



# ఫైలేరియా వ్యాధి నిర్ధారణకు ఇంటింటికి సర్వే..






## టి.నరసింహారెడ్డి సబ్ యూనిట్ ఆఫీసర్

**బద్వేల్/పోరుమామిళ్ల, నవంబర్ 29( నంది పత్రిక):** ఫైలేరియా వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 24 నుండి 30 వరకు బద్వేల్, పోరుమామిళ్ల సబ్-యూనిట్ పరిధిలో నైట్ బ్లడ్ సాంపిల్స్ సేకరణతో పాటు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు సబ్-యూనిట్ ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాయలకుంట గ్రామ సచివాలయం పరిధిలో లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహించి, ఫైలేరియా వ్యాధి క్యూలెక్సు ఆడ దోమ వలన వ్యాపిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. మురికి కాలువల్లో దోమల పెరుగుదల ఎక్కువగా ఉండేందున ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. "ఫ్రైడే%-%డ్రైడే" కార్యక్రమంలో భాగంగా ఇంటింటి లార్వా, ఫీవర్ సర్వేలను ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల చేత నిర్వహించడంతో పాటు, దోమల ద్వారా వచ్చే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా, మెదడు వాపు వంటి వ్యాధులపై గ్రూప్ మీటింగ్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులతో ర్యాలీ కూడా చేపట్టారు. జనాభా భాగస్వామ్యంతోనే దోమల నివారణ సాధ్యమని టి. నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం ఇంట్లో నిల్వ నీటిని పూర్తిగా మార్చి, పాత్రలను శుభ్రపరచి మూతలు వేసుకోవాలని సూచించారు. దోమ తెరల వాడకాన్ని ప్రోత్సహించారు. గ్రామాల్లో రోజువారీ పర్యటనలు జరిపి ప్రజలకు అందుబాటులో ఉండాలని, జ్వరాలపై ఎలాంటి నిర్లక్ష్యం చూపకూడదని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. జ్వరంతో బాధపడుతున్న వారిని వెంటనే సమీప పి హెచ్ సి లకు తరలించాలని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వి. జాన్ విలియం, ఏఎన్ఎం చైతన్యకుమారి, ఏం ఎల్ హెచ్ పి. ప్రియదర్శిని, ఆశా రమాదేవి, పాయలకుంట గ్రామ సర్పంచ్ నరసింహులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనమే విద్యార్థుల భవిష్యత్‌కు పునాది



**కాశినాయన, నవంబర్ 29 (నంది పత్రిక):** పుస్తక పఠనమే విద్యార్థులను అభివృద్ధి బాటలో నడిపించే ముఖ్య సాధనమని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్ అన్నారు. హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజకుమార్ అందజేసిన గ్రంథాలయ పుస్తకాలను ప్రతి రోజు లంచ్ బ్రేక్ సమయంలో విద్యార్థులతో చదివించడం ద్వారా జ్ఞానాభివృద్ధి సాధిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని చెప్పారు. పుస్తకాల పట్ల ఆసక్తి పెంపొందితే విద్య, వ్యక్తిత్వ వికాసం రెండూ సమానంగా అభివృద్ధి చెందుతాయని ఆయన సూచించారు.

# 28 మందికి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి

## బండి ఆత్మకూరు డిప్యూటీ ఎంపీడీవోగా చంద్రమౌళి



**బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 29 :** జిల్లాలో సీనియర్ అసిస్టెంట్లు, గ్రేడ్ వన్ కార్యదర్శులుగా పనిచేస్తున్న 28 మంది ఉద్యోగస్తులను డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి కల్పిస్తూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఉత్తర్వులు జారీ చేశారు. బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న తబ్బిబ్బు వీర చంద్రమౌళి కి డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి లభించింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న చంద్ర మౌళిని బండి ఆత్మకూరు డిప్యూటీ ఎంపీడీవో గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ పై చంద్రమౌళి డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తారు. ఆయన నియామకం పట్ల స్థానిక ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

# రైతులు పంట పొలాల్లోని కొయ్యలను కాల్చవద్దు

## - ఏ వో ఆమిరున్నిసా బేగం



**కొత్తపల్లి - నంది పత్రిక :** రైతులు పంట కోత అనంతరం పంట పొలాల్లోని కొయ్యలను కాల్చవద్దని వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట కొయ్యలను, వ్యర్థాలను తగలబెట్టి భూసారానికి, పర్యావరణానికి హాని తలబెట్ట వద్దన్నారు. దీని కారణంగా భూమిలోని సేంద్రియ కర్బనం తగ్గిపోతుందని, నేల యొక్క స్వభావిక లక్షణాలు మారిపోతాయి. అంతే కాకకుండా నేలలో తేమను నిలుపుకునే శక్తి తగ్గి ఆమ్లగుణం పెరుగుతుంది. మిత్ర పురుగులు, సూక్ష్మ జీవులు చనిపోయి వాటి మనుగడ కష్టం అవుతుంది. పక్క పొల్లలకి మంటలు అంటుకొని మంట అర్పలేని స్థాయికి చేరి నష్టం జరుగుతుంది. వాటిని దున్ని కుళ్ళబెట్టడం వల్ల భూమి లో పోషక పదార్థాలు పెరిగి ఎరవుల పై పెట్టుబడిని తగిస్తుందాని అన్నారు

# ప్రజాసేవకు ప్రతిరూపం కాటసాని వెంకట్ రెడ్డి సన్మానోత్సవం



**పోరుమామిళ్ల, నవంబర్ 29 (నంది పత్రిక ):** శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాలలో కాటసాని వెంకట్ రెడ్డి చేసిన సామాజిక సేవలను గుర్తిస్తూ, కళాశాల కరస్పాండెంట్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ %-% తోకలపల్లి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి సాధారణ రైతు కుటుంబంలో జన్మించి 21 సంవత్సరాలపాటు ఆర్మీలో సేవలందించారు. అనంతరం గత 12 సంవత్సరాలుగా శ్రీరామ సేవా సమితిని స్థాపించి సమాజ సేవలో నిమగ్నమయ్యారు. బీద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, అట్టలు, పెన్సిల్లు అందించడం, దేవాలయ నిర్మాణాలకు సహాయం చేయడం, కరోనా సమయంలో మందులు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ, సమాజానికి నిస్వార్థంగా సేవ చేసే వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని, అలాంటి సేవాస్ఫూర్తిని గుర్తిస్తూ హైదరాబాదులోని రవీంద్రభారతిలో డాక్టర్ రేటు పట్టా అందుకున్న వెంకట్ రెడ్డిని కళాశాల వేదికపై సన్మానించడం హర్షకరమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కృష్ణ శారద డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమికి మరో మారు అవకాశం ఇవ్వండి

## శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా!



**బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 29:** పేద ప్రజల సంక్షేమం రైతుల అభ్యున్నతి కొరకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మరోమారు అవకాశం ఇవ్వాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పరమటూరు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. రైతు సంక్షేమం అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారని బుడ్డా కొనియాడారు. కూటమి ప్రభుత్వంలోని గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి సూత్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నీటి భద్రత, ఆహారిత, సాంకేతిక వ్యవసాయం ఆహార సంస్కరణల కొరకు ప్రభుత్వం మద్దతు తెలుపుతున్న విషయాలను ప్రజలకు వివరించారు. ఇంటింటా తిరిగి బాబు ప్రభుత్వం రైతు భరోసా ద్వారా లబ్ధి పొందిన రైతులను విచా రించారు. ప్రభుత్వం పనితీరు పట్ల సంతృప్తిగా ఉన్నారు అంటూ రైతులను ఎమ్మెల్యే బుడ్డా ప్రశ్నించారు. గ్రామంలో పలు సమస్యలను స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పరమటూరు గ్రామంలో దశాబ్దాల కాలం నుండి ఆర్టిసి బస్సు తిరగడం లేదని, ఈ విషయాన్ని అప్పట్లో బుడ్డ రాజశేఖర్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు గుర్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన అనతికారంఎమ్మెల్యేగా ఎన్నికైన అనతికాలం లోనే నంద్యాల ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా పథకం ఏర్పాటు చేసి చాలా రోజులైందని ప్రస్తుతం అది శిథిలమైపోయిందని స్థానిక యువ నాయకుడు రేగటి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గ్రామంలో నూతన రక్షిత మంచినీటి సరఫ పథకం ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా అక్కడే ఉన్న గ్రామీణ నీటి సరఫరా విభాగం సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీనరసింహాతో మాట్లాడారు. నీటి సరఫరా పథకానికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీ నరసింహాతో పాటు, పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఎండో క్రైనాలజిస్ట్ సేవలు



**నంద్యాల ప్రతినిధి. నవంబరు 29 . (నంది పత్రిక ):** నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు నవంబర్ 30వ తేదీ ఆదివారం ఎండో క్రైనాలజిస్ట్ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి అధినేత డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుంచి డాక్టర్ కె రవీంద్ర నాథ్ రెడ్డి న్యూఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యశాల యందు వైద్య సేవలు అందించి ఇప్పుడు మన ఆసుపత్రి యందు ప్రతినెల 1వ మూడవ ఆదివారాలు మరియు రెండవ శనివారం అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇందులో షుగర్, థైరాయిడ్, ఊబకాయంతో పాటు పిల్లలు హార్మోన్ సమస్యలు మరియు సెక్స్ హార్మోన్ సమస్యలకు వైద్య సేవలు అందించనున్నారు. ఈ అవకాశాన్ని నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. హాస్పిటల్ పాంప్లెట్ ను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు యువ డాక్టర్ నెరవాటి గగన్ తదితరులు పాల్గొన్నారు.

# మునగ పంట పై రైతులకు శిక్షణ కార్యక్రమం

## - ఉద్యాన శాఖ అధికారిని చందన



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలం ముసలిమడుగు గ్రామంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మునగ పంట మీద రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించరు కార్యక్రమంలో కె వి కె యాగంటిపల్లి సైంటిస్ట్ ఆదినారాయణ పాల్గొని పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పూత సమయంలో ఎలాంటి పురుగు మందులు కూడా వాడకూడదు అని తెలిపారు. పండు ఈగ నివారణ కు లింగాకర్షక బుట్టలను ఉపయోగించాలి. కాండం తొలిచే పురుగు ఆశించడం వల్ల కొమ్మలు ఎండిపోవడం జరుగుతోంది. నివారణకు కొమ్మలు ఆరోగ్యాంగా ఉన్నంతవరకు కత్తిరించి వాటిని కాల్చివేయాలి వేరు కుళ్ళు రోగం నివారణకు రిడోమిల్ గోల్డ్ 2గ్రాము లీటర్ నీటికి లేదా మెట్లాక్సిల్ ఏ1గ్రామ్/లీటర్ చొప్పున మొక్క మొదళ్ళలో వేయాలి. ట్రైకోడర్మా తప్పనిసరిగా వాడాలి. వేప పిండి మొక్కకు 250 గ్రాములు వేసుకోవాలి. పూత రాలడం అరికట్టడానికి ప్లానోఫిక్స్ ఏ5యం ల్/ 20 లీటర్ నీటికి పిచికారీ చేసుకోవాలి. హుమిక్ ఆసిడ్ ఫిల్విక్ ఆసిడ్ ఏ 2యం ల్/లీటర్ పిచికారీ చేసుకోవాలి. కార్యక్రమం లో ముసలిమడుగు సర్పంచ్ జమీల బి, మైనారిటీ వెల్ఫేర్ ఫైనాన్స్ చైర్మన్ ముస్తక్ మొహమ్మద్, హార్టికల్చర్ యం పి ఇ వో కిషోర్, అగ్రికల్చర్ యం పి ఇ వో ముసలిమడుగు గౌరమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.





# విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు.



**కలసపాడు నవంబర్ 29 (నంది పత్రిక):** మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజి పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 138 వ వార్షికోత్సవం సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీడీసీఎల్ ఏఇ వెంకట మహేష్ తెలిపారు. శనివారం ఆయన తన సిబ్బందితో ఎస్పీజీ చర్చిని సందర్శించారు. ట్రాన్స్కో సిబ్బంది చర్చి కమిటీతో పలు అంశాలపై చర్చించారు. విద్యుత్ తీగల్లో అతుకులు లేకుండా చూసుకోవాలన్నారు. చర్చి తిరునాళ్ళు పూర్తయ్యే వరకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు అదనంగా 100 కేవీ విద్యుత్ నియంత్రికను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్, రెవరెండ్ సింగమల ఆశిష్ గాబ్రియేల్ బత్తుల కిషోర్, పెద్దిటి సైమన్, కలసపాటి రత్నరాజు, పల్లవోలు కమలాకర్, పబ్బతి ప్రసన్న కుమార్, కారు జె ప్రవీణ్ కుమార్, మానం శ్రీనివాసులు, ట్రాన్స్కో సిబ్బంది ఇండ్ల రవి కుమార్, ఇండ్ల జనార్ధన, జయరాములు తదితరులు పాల్గొన్నారు.



# పల్లేపల్లెకి రైతన్న మీకోసం కార్యక్రమం..

## కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి నాయకులు

**మర్రిపాడు నవంబర్ 29నంది పత్రిక :** మర్రిపాడుమండల పరిధిలోని భీమవరం,నెర్ధనంపాడుగ్రామాలలో లో రైతన్న మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయాధికారి ఎన్ కవిత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆత్మకూరు ఏ ఎం సి చైర్మన్ జనార్ధన్ నాయుడు, సబ్ డివిజన్ కోఆపరేటివ్ ఆఫీసర్ ఉదయగిరి పోతిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ యర్రమళ్ళ చిన్నారెడ్డి, టీడీపీ మండలకన్వీనర్ దేవరాల గంగాధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి రైతన్న మీకోసం కరపత్రాలను టీడీపీ నాయకులు రైతులకు అందజేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఐదేళ్లలో రైతులను రాజులుగా చేసేందుకు ప్రభుత్వం ఐదు విధానాలతో అమలు చేయుచున్న కార్యాచరణ వివరాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు మద్దతు ధర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల తెలుగు యువత అధ్యక్షులు జనార్ధన్ మాజీ సర్పంచ్ శాఖమూరి నారాయణ, కోనంకి శ్రీనివాసులు నాయుడు నాయకులు కోట విజయభాస్కర్ రెడ్డి, జి విరాఘవులు , ఈశ్వర్ రెడ్డి, యలగాల వెంకటేశ్వర్లు మండల విస్తరణ అధికారి కె వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులుమరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దిత్వి తుఫాను ప్రభావం

## పంటల రక్షణకు అప్రమత్తంగా ఉండాలి

**రాయలసీమలో భారీ వర్షాల కారణంగా రైతులకు సూచనలు**

**వెంకటేశ్వరపురం గ్రామంలో ‘ రైతన్న మీకోసం ’ కార్యక్రమం**

**వరి , జొన్న , మొక్కజొన్న పంటల్లో ప్రత్యేక జాగ్రత్తలులి**

**ముందస్తు చర్యలు తీసుకుంటే పంట నష్టం తగ్గించుకోవచ్చు**

**మండల వ్యవసాయ శాఖ అధికారి ఇ. సుధాకర్**

**శిరివెళ్ల :(నంది పత్రిక)** దిత్వి తుఫాను ప్రభావంతో రాబోయే రోజుల్లో రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని , ప్రత్యేకంగా పంటల రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి ఈ. సుధాకర్ సూచించారు. “ రైతన్న మీకోసం ” కార్యక్రమం లో భాగంగా శిరివెళ్ల మండల పరిధిలోని మజరా గ్రామమైమ వెంకటేశ్వర పురం లో నిర్వహించిన రైతుల అవగాహన సమావేశంలో వ్యవసాయాధికారి సుధాకర్ పాల్గొని పంటలపై వర్షాల ప్రభావం, జాగ్రత్తలు , నివారణ చర్యలపై విస్తృతంగా వివరించారు. రైతులకు ప్రయోగాత్మకంగా ఎలా చర్యలు తీసుకోవాలనే దానిపై ఆయన ప్రత్యక్షంగా వివరించడం ద్వారా రైతుల వద్ద నుండి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఏ.ఓ సుధాకర్ వరి మొక్కజొన్న జొన్న పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు , సూచనలు రైతులకు వివరించారు.

వరి పంటలో జాగ్రత్తలు సుధాకర్ సూచనలు. కోత దశలో ఉన్న వరి అకాల వర్షాలకు నేలమీద పడిపోవడం సాధారణమని, ఈ పరిస్థితిలో దాన్యం మిల్లింగ్ సమయంలో విరిగిపోవడం ( బ్రేకేజీ ) శాతం ఎక్కువగా ఉంటుందని సూచించారు. వర్షానికి తడిసిన వరి చేనుల్లో నీరు నిల్వ ఉండకుండా తక్షణమే కాలువలు ఏర్పాటు చేయాలని సూచించారు. పనలు మొలకెత్తకుండా ఉండేందుకు 5% ఉప్పు ద్రావణాన్ని చేనులపై పిచికారీ చేయాలని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు అనిశ్చితంగా ఉన్నందున కోత దశకు చేరుకున్న పంటను ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా కోయడం రైతులకు మేలు చేస్తుందన్నారు.



**జొన్న పంటలో జాగ్రత్తలు** జొన్న పంటలో నీరు నిల్వ ఉండడం పంట వృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తుందని , అందుకే పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వీలైనంత తొందరగా బయటకు పంపించాలని ఆయన సూచించారు. ఎకరాకు 20%-%30 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ పైపాటు చల్లితే మొక్కలు తిరిగి నిలబడటానికి దోహదం చేస్తుందని చెప్పారు.

పొలం ఇంకా తడిగా ఉన్నట్లయితే 2% యూరియా లేదా లీటరు నీటికి 5%-%10 గ్రాముల 19:19:19 ఎరువును కలిపి పైపాటు పిచికారీ చేయడం వల్ల మొక్కలకు తక్షణ పోషకాలు అందుతాయని వివరించారు.

**మొక్కజొన్న పంటలో జాగ్రత్తలు** తుఫాను సమయంలో మొక్కజొన్న పంటలో తెగుళ్ల ప్రబలింపు అధికమవుతుందని వ్యవసాయాధికారి హెచ్చరించారు.

పొలాల్లో ఉన్న నీటిని అంతర్గత కాలువల ద్వారా వెంటనే బయటకు పంపాలని తెలిపారు. టర్సికం ఆకు ఎండు తెగులు లక్షణాలు కనిపిస్తే , ప్రొపికోనజోల్ ఏ 1 మిల్లీ/లీటర్ నీరు లేదా ఆజాక్సిస్ట్రోబిన్ ం డైఫెనుకోనజోల్ ఏ 1 మిల్లీ/లీటర్ నీటితో పిచికారీ చేయటం తప్పనిసరి అన్నారు. వర్షాల అనంతరం పంట తీరు పరిశీలిస్తూ ప్రతి రెండు రోజులకు ఒకసారి పర్యవేక్షణ చేయాలని సూచించారు. దిత్వి తుఫాను వంటి వాతావరణ మార్పులు అనివార్యమని , అయితే సమయానికి జాగ్రత్తలు తీసుకుంటే పంట నష్టాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని , రైతులు సూచించిన చర్యలను తప్పనిసరిగా పాటించాలని సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది , రైతులు , గ్రామస్థులు పాల్గొని పంటల రక్షణపై వివరణాత్మక సమాచారం పొందారు. కొందరు రైతులు తమ సందేహాలను వ్యక్తం చేయగా , ఏ.ఓ సుధాకర్ వాటికి సమాధానాలు తెలిపారు.

## సర్వ లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి 50వేల విరాళం అందించిన భక్తులు



**శిరివెళ్ల :** సిరివెళ్ల మండల పరిధిలోని మహదేవపురం గ్రామ పరిధిలోని నల్లమల అడవిలో వెలసినటువంటి సర్వ లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం బయనపల్లి గ్రామ వాస్తవ్యులు సూర్పనేని కృష్ణ లచ్చమ్మ దంపతుల కుమారులు సూర్పనేని ఓబులేసు, సూర్పనేని బాల ఓబయ్య వారి ధర్మపత్ని శ్రీదేవి తదితర కుటుంబ సభ్యులు శనివారం సర్వ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేచర్ల నాగేంద్ర చేతుల మీదుగా శ్రీ సర్వ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి 50 వేలు అందజేసినట్లు తెలియజేశారు, ఈ సందర్భంగా దాతలను దేవస్థానం తరుపున ఈవో సాయి జయ చంద్ర రెడ్డి పట్టు శాలువలు కప్పి సన్మానం చేసి స్వామివారి తీర్థ ప్రసాదములు ఇచ్చి చిత్రపటాలను జ్ఞాపకంగా అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తుల కొంగు బంగారం విరాజిల్లుతున్న సర్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం భక్తుల నుండి విశేష పూజలు అందుకున్నారు. శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది . విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు భక్తులు పాల్గొన్నారు.

## రబీ సాగుకు నీరు ఇవ్వండీ



**కొత్తపల్లి – నంది పత్రిక :** ఎత్తిపోతల పథకాల నుంచి రబీ సాగుకు నీరు ఇవ్వాలని రైతులు సత్యాలు, జాకీర్, రమేష్, బంగి నాగన్నలు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామ శివారుల్లోని శివపురం, సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల వద్ద నిరస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పూర్తికావడంతో పంటపొలాలను దున్నుకొని, వ్యర్థాలను తొలగించి రబీ సాగుకు పొలలను సిద్ధం చేసుకున్నామన్నారు. దీంతో పాటు ఖరీఫ్ సాగు సాగుచేసిన కంది పంట పూత దశలో ఉందని, నీరులేక పూత, పిందె రాలి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటికోసం పడిగాపులు కాస్తున్నామని, ఇరిగేషన్ అధికారులు రైతులను పట్టించుకొని నీరు వదిలి పంటల సాగుకు తోడ్పాటు నివ్వాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి ఎత్తిపోతల పథకాల నుంచి నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## శ్రీ సంకల్ప్ ఒలింపిడ్ స్కూల్ లో ఘనంగా జరిగిన క్రాఫ్ట్ క్రానివల్



**నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 29 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణం లోని బాలాజీ కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ ఒలింపిడ్ స్కూల్ లోఈరోజు నిర్వహించిన క్రాఫ్ట్ కార్నివల్ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి పాల్గొనడానికి పెద్ద ఎత్తున ముందుకు వచ్చారు. పిల్లలతో కలిసి సృజనాత్మక కార్యకలాపాలు చేయడానికి అవకాశం దొరకడంతో తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లివిరిసింది. కార్యక్రమం విజయవంతంగా జరగడానికి పాఠశాల నిర్వహణ ప్రత్యేక సదుపాయాలు కల్పించి, ప్రతి కుటుంబాన్ని ప్రోత్సహించింది. తల్లిదండ్రులు “ఇలాంటి కార్యక్రమాలు పోటీ మాత్రమే కాకుండా పిల్లలతో గడిపే ఆహ్లాదకరమైన సమయం కూడా అవుతాయి” అని అభిప్రాయం వ్యక్తం చేస్తూ నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మేనేజ్‌మెంట్ ప్రోత్సాహపూర్వక బహుమతులు ఇచ్చింది. విజేతలకు ప్రత్యేక బహుమతులతో సత్కారం చేయగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ గుర్తింపుగా బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు, పిల్లలు, ఉపాధ్యాయులు కలిసి ఆనందంగా గడిపిన ఈ %జఞ్ఞట్ ఝుతీఅఱఝుశ్రీ% కార్యక్రమం స్కూల్ వాతావరణాన్ని మరింత హర్షోద్వేగాలతో నింపింది.





## మోటార్ సైకిల్ ను ఢీకొన్న ట్రాక్టర్.

**ఒకరికి తీవ్ర గాయాలు.**

**రుద్రవరం ప్రతినిధి నవంబర్ 29 (నంది పత్రిక):** మండలంలోని బీరవోలు గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ ను ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు సిరివెళ్ల మండలం చెన్నూరు గ్రామానికి చెందిన శివరాం అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై ఎల్లా వత్తుల వైపు నుంచి బీరవోలు గ్రామ వైపు వస్తుండగా ఎదురుగా ట్రాక్టర్ వచ్చి మోటర్ సైకిల్ ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి అన్నారు. దీంతో గ్రామస్తులు రుద్రవరం 108 వాహనానికి సమాచారం అందించడంతో సిబ్బంది ఈఎంటి శ్రీనివాసులు, పైలట్ ప్రవీణ్ కుమార్ అక్కడికి చేరుకొని బాధితునికి ప్రథమ చికిత్స చేసి వెంటనే మెరుగైన చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జిల్లాలో సమిత్వ సర్వే వేగవంతం చేయాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో నవంబర్ 29 నంది పత్రిక** భీమవరం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిపిఓ, ఏడి సర్వే, మండల సర్వేలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ సర్వేయర్లు సమిత్వ సర్వే పురోగతిపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత 197 గ్రామాలలో జరుగుచున్న సమిత్వ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి తప్పులు లేకుండా ఖచ్చితమైన కొలతలు తీసుకోవాలన్నారు. వారి నుండి దస్తావేజులు సంబంధించిన వివరాలు సేకరించాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. ప్రస్తుతం అగ్రికల్చర్ రీసర్వే పనులు జరుగుతున్నందున అవి పూర్తి అయిన వెంటనే జిల్లాలో సర్వే నిర్వహిస్తున్న 33 టీములు కాకుండా మరికొన్ని టీములు సమిత్వ సర్వే కొరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏ గ్రామంలో ఏ తేదీ నాటికి సర్వే పూర్తి చేయాలి ముందుగా నిర్ణయించుకుని ఆ సమయంలోగా పూర్తి చేయాలని అన్నారు. సమిత్వ సర్వేలో ఎటువంటి అలసత్వం వహించకుండా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ను ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి ఎం.రామ్ నాథ్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, మండల సర్వేలు, డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, విలేజ్ సర్వేలు పాల్గొన్నారు. ..

## వెలుగోడులో పొట్టేళ్ల దొంగతనం కేసు ఛేదన నలుగురు అరెస్టు

**వెలుగోడు, నవంబర్ 29 (నంది పత్రిక):** వెలుగోడు పోలీసు అధికారులు వేగంగా విచారణ జరిపి పొట్టేళ్ల దొంగతనం కేసును కీలక ఆధారాలతో ఛేదించారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులతో పాటు ఇద్దరు బాలనేరస్థులను అరెస్టు చేసి, దొంగిలించిన రెండు పొట్టేళ్లు మరియు మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఫిర్యాదు వివరాల ప్రకారం,ద్వారకా నగర్, వెలుగోడు గ్రామానికి చెందిన ప్రాతకోట రమణ (54సం.) తన ఇంటి దగ్గరలోని దొడ్డిలో పొట్టేళ్లను కట్టివేసేవాడు. నవంబర్ 23వ తేదీ రాత్రి కూడా రెండు పొట్టేళ్లను కట్టివేసి ఇంటికి వెళ్లిపోయాడు. అదే రోజు రాత్రి 11.30 గంటల సమయంలో దొడ్డిని పరిశీలించి వెళ్లి, తిరిగి తెల్లవారుజామున 3.30 గంటలకు వచ్చి చూడగా రూ.24,000 విలువ గల రెండు పొట్టేళ్లు కనిపించకపోవడంతో 25వ తేదీన వెలుగోడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ సురేష్ దర్యాప్తును వేగవంతం చేసి, నవంబర్ 29 ఉదయం 10.45 గంటలకు వెలుగోడు గ్రామం బయట ఎస్ఎన్ఎస్ఆర్ డిగ్రీ కాలేజీ దగ్గర రోడ్డుమీద నిందితులను పట్టుకొని అరెస్టు చేశారు.అరెస్టయిన నిందితులు:వల్లెపు గోవర్ధన్ (20), తండ్రి లక్ష్మయ్య నల్లకాల్వ గ్రామం, ఆత్మకూర్ మండలం పాలాడుగుల విష్ణువర్ధన్ (20), తండ్రి ఈశ్వరయ్య, నల్లకాల్వ గ్రామం అలానే ఈ దొంగతనంలో పాల్గొన్న ఇద్దరు బాలనేరస్థులను కూడా అదుపులోకి తీసుకున్నారు.ఎస్ఐ సురేష్ నేతృత్వంలోని బృందం దొంగిలించిన రెండు పొట్టేళ్లు మరియు ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన నిందితులను మరియు ఇద్దరు బాలనేరస్థులను కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రబీ పంట సాగుకు నీరు అందించాలి



**ఏప్రిల్ 15 నాటికి దళ్వా పంటసాగు పూర్తి అయ్యేలా అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలి.**

**జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి.**

**భీమవరంచీఫ్ బ్యూరో నవంబర్ 29 నంది పత్రిక** శనివారం కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరంలో రబీ పంట కాలానికి నీటిపారుదల సలహా మండలి సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రబీ సాగుకు రైతులకు ఎటువంటి నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. డిసెంబర్ ఒకటో తేదీ నుండి దళ్వా సాగుకు నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ పంట పూర్తి అయినచోట రబి పంటకు సంబంధించిన పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ 15 నాటికి రబి పంట పూర్తిస్థాయిలో రైతుల చేతికి వచ్చేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్, మే మాసాలలో పంట కాలువలు, డ్రైయిన్స్ వార్షిక మరమత్తు పనులు పూర్తి చేయాలన్నారు. వచ్చే వేసవి నాటికి పట్టణ, గ్రామ స్థాయిలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు మంచినీటి చెరువులు పూర్తిస్థాయిలో నింపేందుకు అధికారులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ రబి పంటకు సంబంధించి రైతులకు ఎటువంటి సాగునీరు ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పంట కాలువలు, మురికి కాలువలు పూర్తిగా పూడిపోయాయని, ముందుగా వాటిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాలువలు పూడి పోవడం వల్ల శివారు ప్రాంతానికి సాగు నీరు అందడం లేదని దానిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పంట కాలవల్లో ధవలేశ్వరం నుండి ఉప్పుటేరులో నీరు కలిసే వరకు నీరు పూర్తిగా కలుషితం వల్ల ప్రజలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఎక్కువ కుటుంబాల్లో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. జిల్లాలో అన్ని కాలువలు, డ్రైయిన్సు పూడికలు తొలగించి వెడల్పు చేయాలన్నారు. దీనిపై అధికారులు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కె.మురళీకృష్ణరాజు, వైస్ చైర్మన్ గుబ్బల మాత్రాజు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఇ ఇ యు.రమేష్, ఏఇ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, డ్రైన్స్ ఏఇలు, డిఇలు, తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచిని పరామర్శించిన ఎమ్మెల్యే

**బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 29 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామ సర్పంచ్ ఎలగాల రామచంద్రుడిని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం సాయంత్రం పరామర్శించారు. కొద్దికాలం క్రితం సర్పంచ్ రామచంద్రుడు గుండెపోటుకు గురి అయి చికిత్స పొందుతూ ఉన్నారు. ప్రస్తుతం రామచంద్రుడు కోలు కుంటూ ఉన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆయన ఇంటికి చేరుకొని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ త్వరగా కోలు కోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు



# భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న రెండు రోజులు జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, రైతుల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో నవంబర్ 29 నంది పత్రిక** శనివారం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దిత్వ తుఫాను కారణంగా జిల్లాలో రానున్న రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతులు ఇప్పటికే కోసిన పంటను జాగ్రత్త చేసుకోవాలన్నారు. ధాన్యం నూర్పిడి అయితే వెంటనే ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా అమ్మకాలు చేయాలన్నారు. వరి కోతలను మూడు రోజులు పాటు వాయిదా వేసుకోవాలని సూచించారు. జిల్లాలో గోనె సంచులు కొరతలేదని, ఆర్ఎస్కే లలో సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1.12 లక్షల రైతులకు సంబంధించి 2.11 లక్షల ఎకరాల్లో పంట ఈ పంట నమోదు చేయడం జరిగిందని, సుమారు 6.27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందన్నారు. దీనిలో స్థానిక వినియోగం, బహిరంగ మార్కెట్లో అమ్మకాల పోను 5.64 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అంచనాలు ఉన్నాయన్నారు. ఖరీఫ్ సీజన్ కు 5.00 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. 215 ఆర్ఎస్కే ల ద్వారా 17,640 మంది రైతుల నుండి నేటికి 1.32,453 మెట్రిక్ టన్నుల రూ.313.78 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, దీనిలో 297.19 కోట్ల నగదును రైతుల ఖాతాలలో 24 గంటల్లోపే జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 202 రైస్ మిల్లులు రూ.404 కోట్లు బ్యాంకు గ్యారంటీలను విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లా మొత్తం 307 ధాన్యం కొనుగోలు సెంటర్లను రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా మొత్తం 201 రైస్ మిల్లు ఉన్నాయని, మనకు 1.25 కోట్ల గోనే సంచులు అవసరం ఉన్నాయని తెలిపారు. పట్టుబడి ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు 3,100 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తీర మండలాలు అయిన నరసాపురం, మొగల్తూరు, భీమవరం, పాలకొల్లు పరిసరాలలో వర్ష ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున సకాలంలో పొలములోని నీరు బయటకు పోవుటకు డ్రైనేజి ఏర్పాట్లు చేసుకోవాలని, గాలి వేగాలు పెరిగే అవకాశమున్నందున, గాలి వేగానికి వరి మొక్కలు వాలిపోయే అవకాశం ఉన్నందున ముందుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో రైతులు వారి యొక్క ధాన్యం సురక్షిత ప్రదేశములకు తరలించుకోవలసినదిగాను మరియు వర్షం కురిసిన యెడల నీళ్ళు చొరబడకుండా టార్పాలిన్లు కప్పుకుని ధాన్యాన్ని భద్రపరచుకోవలసినదిగా తెలియజేసినారు. జిల్లాలో ఉన్న అన్నీ సొసైటీలలో దాదాపుగా 10,000 టార్పాలిన్లు ఉచిత ప్రాతిపదికన రైతుల అవసరాల నిమిత్తం కోతలు పూర్తి అయ్యి ధాన్యం ఆరబెడుతున్న రైతులకి అందుబాటులో ఉంచడం జరిగింది. ఎవరూ కూడా అకాల వర్షాల విషయములో ఎటువంటి పుకారులను, అవాస్తవాలను నమ్మవద్దని అలానే రైతులు వారి ధాన్యం విక్రయించుకోనుటకు ఎటువంటి దళారిల జోక్యం లేకుండా నేరుగా వారి సంబంధిత రైతు సేవా



కేంద్రమును సంప్రదించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోలు, రవాణా, తూకం మొదలైన అంశాలపై ఏ సందేహాలైనా ఉంటే వెంటనే స్థానిక అధికారులను సంప్రదించాలని, క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉన్న యెడల జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన, ధాన్యం కంట్రోల్ రూమ్ నెంబర్లు 81216 76653, 1800 425 1291 లకు ఫోన్ చేసి నేరుగా సమస్యను తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, డీఎస్ఓ ఎన్.సరోజ, ఏ ఎస్ ఓ శివ శంకర్, జిల్లా మార్కెటింగ్ అధికారి సునీల్ కుమార్, జిల్లా రవాణా అధికారి కృష్ణారావు, జిల్లా రైసుమిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేల స్వభావం పై విద్యార్థులకు అవగాహన.



**రుద్రవరం ప్రతినిధి నవంబర్ 29 (నంది పత్రిక):** నేల స్వభావం పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ లోఆత్మ టెక్నికల్ అధికారి చంద్రశేఖర్ నాయక్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో సాయిల్ హెల్త్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భూసార పరీక్షలు నేల స్వభావము భూమిలో ఉన్న పోషకాల వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్స్ లలిత వ్యవసాయ విస్తరణ అధికారులు ఆత్మ ఎటిఎం హరిబాబు పాల్గొన్నారు.

# ఉపాధి లో అవినీతి ఆరోపణల పై విచారణ



**మంత్రాలయం , న్యూస్ :-** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో అవినీతికి పాల్పడ్డారని ఇచ్చిన ఫిర్యాదు పై అంబుడ్స్‌మెన్ సురేంద్ర కుమార్ శనివారం విచారణ చేపట్టారు. గతంలో పని చేస్తున్న సమయంలో ఉపాధి హామీ కూలీల పంపిణీలో ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ అవకతవకలు చేశారని భహిరంగ సామాజిక తనిఖీల్లో కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అందులో భాగంగా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఫిర్యాధారులను పిలిపించుకొని విచారించినట్లు చెప్పారు. ఆ నివేదిక ద్వారా జిల్లా అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కొంతమందికి ఉపాధి కూలీలు మా జాబ్ కార్డు తొలగించారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎందుకు తొలగించారు అని ఫీల్డ్ అసిస్టెంట్ అడగగా ఈకేవైసీ పడకపోవడం వల్ల జాబ్ కార్డు డిలీట్ కావడం జరిగిందన్నారు. త్వరలోనే మీ జాబ్ కార్డులు మంజూరు చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భక్తవత్సలం, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మన్న , నాయుడు , ఫీల్డ్ అసిస్టెంట్ పద్మావతి, విద్యాకమిటీ చైర్మన్ గనేకంటి గురురాజ టిడిపి నాయకులు గనేకంటి రామకృష్ణ రామచంద్ర ఆర్కె రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ డి ఓ డి.నాగజ్యోతి ని అసభ్యకరంగా ఏమీ అనలేదు.



**ఖండించిన నందికొట్కూరు తహశీల్దార్**

**మా పై అధికారిణి ఆర్ డి ఓ ను అలా మాట్లాడలేదు**

**ఉన్నవి లేనట్లు రికార్డులు ఇవ్వాలంటే ఇవ్వలేదు**

**నాపై కక్ష్య కట్టి ఇలా వీడియో వైరల్ చేస్తున్నారు**

**సోషల్ మీడియాలో నాపై ఆరోపణలు చేసిన వారిపై**

**ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తా**

**నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులు**

**నందికొట్కూరు నవంబర్ 29( నంది పత్రిక)** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల తహశీల్దార్ శ్రీనివాసులు ఆత్మకూరు ఆర్ డి ఓ నాగజ్యోతి ని ముండా అన్నారని కొందరు సామాజిక మాధ్యమాల్లో కొందరు వైరల్ చేశారు.. ఈ విషయంపై ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామానికి చెందిన చిన్న నరసింహయ్య కుమారుడు వెంకయ్య శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం కు దీపారాధన, నెయ్యి, నివేదన ఖర్చుల నిమిత్తం 343/1లో 6.18 ఎకరాలు ఆ దేవాలయానికి ఫిబ్రవరి 12 ,1976 లో ట్రస్ట్ కు సూది రెడ్డి వెంకట్ రెడ్డి కి దానం చేసినట్లు .శ్రీ విజ్ఞేశ్వర స్వామి దేవస్థానం కమిటీలోని సభ్యులు చల్లా వెంకట్రెడ్డి, చల్లా ప్రకాష్ రెడ్డి, పాణ్యం నాగరాజు , వంగల ప్రతాపరెడ్డి , సూది రెడ్డి మహేష్ రెడ్డి, తెలుగు వెంకటేశ్వర్లు,వి ఆంజనేయులు గత నాలుగు సంవత్సరాలుగా ఈ దేవాలయానికి సంబంధించిన భూమి కోసం పోరాటం కొనసాగిస్తున్నారని అయితే తహశీల్దార్ బి శ్రీనివాసులు అలసత్వము , ఈ కమిటీలో ఉన్న సభ్యుల పైన కూడా చాలాసార్లు అసభ్య పదజాలం వాడినట్లు వారు తెలిపారు. ఆ భూమికి సంబంధించిన సాక్షాదారులతో సహా వారికి సమర్పించిన మరియు ఆర్డీవో దగ్గరికి వెళ్లి వినతి ఇవ్వడంతో ఆర్ డి ఓ దీనిపై నందికొట్కూరు ఎమ్మార్వో బి శ్రీనివాసులు దగ్గరకు పంపారని అయితే నందికొట్కూరు తహశీల్దార్ నిర్లక్ష్య ధోరణితో ఆర్డిఓ నాగజ్యోతి ని ఆ ముండ అని అన్నారని, చెప్పలేని అసభ్య పదజాలలతో దూషించారని సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అయితే తహశీల్దార్ శ్రీనివాసులు దగ్గరికి వెళ్ళేటప్పుడు ముందుగానే వీడియో సెల్ ఫోన్ లో ఆన్ చేసుకొని రికార్డ్ చేసి వీడియో తీశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ విషయంపై నందికొట్కూరు తహశీల్దార్ శ్రీనివాసులును వివరణ కోరగా 2018 డిసెంబర్ 26న ఈ భూమి గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో వేలం లో గ్రామానికి చెందిన బెస్త మల్లీశ్వరి , గువ్వల లక్ష్మిదేవి లు ఇద్దరు రూ.20 లక్షలకు కొన్నారని ఆ రోజు వేలం పాట అడ్డుకోకుండా ఇప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పిర్యాదు చేస్తున్న వారందరు కూడా ఆ రోజు వేలం పాటలో పాల్గొని వచ్చిన సొమ్ము తీసుకున్నట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు. గతంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ఎండోమెంట్ అధికారులు ఆలయానికి ఈ



భూమి సంబంధం లేదని చెప్పారని అన్నారు. ఇప్పుడు పిటిషన్లు పెడుతున్న వారంతా గ్రామంలో 2018లో వేలం వేస్తుంటే ఏం చేశారని ప్రశ్నించానని విచారించి న్యాయం చేస్తామని చెప్పామన్నారు. అయితే ఈ పొలానికి సంబంధించిన రికార్డులు పరిశీలించామని ఈ పొలం ప్రభుత్వ భూమిగా ఉందని జిల్లా కలెక్టర్ నివేదిక కూడా ఇచ్చామన్నారు. గ్రామానికి చెందిన వారు కొందరు వారికి అనుకూలంగా నివేదిక ఇవ్వలేదని నాపై కక్ష కట్టారని ఉన్నది లేనట్లు రికార్డులు మార్చి ఇవ్వాలంటే నేను ఎలా ఇస్తానని అలా చేయనందుకు ఇలా మా గౌరవ ఆత్మకూరు ఆర్ డి ఓ ను నేను అసభ్యంగా మాట్లాడినట్లు వీడియో వైరల్ చేయడం సమంజసం కాదని అన్నారు. నాపై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తూ వీడియోలు వైరల్ చేసిన వారిపై జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామన్నారు.

# పుస్తక పఠనం విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే పునాది...

## ఓపెన్ లైబ్రరీ కార్యక్రమం విజయవంతం



**రుద్రవరం ప్రతినిధి నవంబర్ 29 (నంది పత్రిక):** రుద్రవరం ఆదర్శ పాఠశాల లో నిర్వహించిన(ఓపెన్ లైబ్రరీ) కార్యక్రమం విజయవంతంగాముగిసినట్లు ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయిని హాబీబ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులు లైబ్రరీలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకుంటూ జ్ఞానాన్ని విస్తరించుకున్నారు. విద్యార్థులు వివిధ అంశాలపై పుస్తకాలను చదివి, తమ అభిరుచులు, ఆలోచనలను పంచుకున్నారు. పుస్తకాల పట్ల ప్రేమ, చదవు అలవాటు మరియు జ్ఞాన వికాసం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ సందర్భంలో పాఠశాల పుస్తక పఠనం విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే పునాది.పాఠశాలలో ఓపెన్ లైబ్రరీ ద్వారా ఐదు మంది టీచర్లు వైస్ ప్రిన్సిపాల్ రజినీ, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, సుప్రియ, గౌతమినీ ముందుండి బాగా చక్కగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చదవు అలవాటు పెంపొందుతుంది అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులందరికీ, పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల అభినందనలు తెలిపారు. బ్రేడ్ సొసైటీ, సమగ్ర శిక్ష అందించిన పుస్తకాలు అన్నిటిని పిల్లలు బాగా చదివినారు.వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# తాగు,సాగునీరందించడమే ప్రధాన లక్ష్యం





## ఎమ్మెల్యే కోట్ల - కలెక్టర్ రాజకుమారి

**ప్యాపిలి, నవంబర్ 29.** కరువు పీడిత ప్రాంతాలను సస్యశ్యామలం చేయడం, చెరువులను నీటితో నింపి స్థిరమైన నీటి వనరులను అందించడం, తాగునీటి సమస్యకు పరిష్కారంగా ప్రజలందరికి తాగ్నునీటి అందించడమే తమ ప్రధాన లక్ష్యమని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు.శనివారం మండల పరిధిలోని వెంగలాం పల్లె, గుడిపాడు, హుస్సేనాపురం, చంద్రపల్లె గ్రామాలలో చెరువులు నింపే కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిధిగా పాల్గొని చెరువులకు జల హారతి ఇచ్చి చెరువులకు నీరు నింపే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్య ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ రాజకుమారి లు మాట్లాడుతూ చెరువులను నింపే కార్యక్రమం అనేది ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని కరువు ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందించే ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్ అని, ఈ కార్యక్రమంలో భాగంగా, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ నుంచి పంపిణీ వ్యవస్థ ద్వారా 77 చెరువులను నీటితో నింపడం జరుగుతుందని, హంద్రీనీవా ప్రాజెక్టులోని ప్రధాన కాలువ నుంచి పంప్‌హౌస్ ఏర్పాటు చేసి, రోజుకు 160 క్యూసెక్కుల చొప్పున, 90 రోజుల్లో 1.4 టీఎంసీల నీటిని ఈ 77 చెరువులలోకి నింపడమే ఈ పథకం యొక్క లక్ష్యమని తెలిపారు. అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ సందర్భనలో పాల్గొని చెరువు ప్రస్తుత పరిస్థితి, నీటి పారుదల సామర్థ్యం, వర్షాకాలంలో వచ్చే నీటి ప్రవాహం, మరియు సాగునీటి అవసరాలపై సవివరమైన నివేదికను సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి చెరువు పరిసరాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి, స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు.ప్రజలకు మెరుగైన నీటి సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యాగంటి దేవస్థానం కు చందా



**బనగానపల్లె నవంబర్ 29నందిపత్రిక** యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కొరకు గోస్పాడు మండలం, యాళ్లూరు గ్రామానికి చెందిన మూలా తిమ్మారెడ్డి శనివారం రూ.10116/- విరాళం అందజేశారు. ఆలయ అర్చకులు దాతకు ప్రత్యకపూజలు నిర్వహించారు.. కార్యక్రమము లో ఈఓ పాండురంగా రెడ్డి, యాగంటిపల్లె మౌలీశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## ఢిల్లీ పేలుడు నిందుతలకు

## మరో పదిరోజుల జ్యుడిషియల్ కస్టడీ

ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితులైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథెర్, డాక్టర్ సహీన్ సయీద్, ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగాయ్‌లకు 10 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పాటియాలా హౌస్ కోర్టు శనివారంనాడు ఆదేశించింది. ఇంతకుముందు విధించిన 10 రోజుల కస్టడీ శనివారంతో ముగియడంతో ఈ నలుగురిని కోర్టు ముందు హాజరుపరిచారు.

జమ్మూకశ్మీర్ పోలీసులు వెలుగులోకి తీసుకువచ్చిన 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్'కు సంబంధించి ఇంతవరకూ ఏడుగురికి పైగా అనుమానితులను అరెస్టు చేసారు. ఈ వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌కు నేరుగా ఢిల్లీ పేలుడుతో సంబంధం ఉందని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఆత్మహుతి పేలుడుకు సంబంధించిన ఆధారాలతో వివిధ రాష్ట్రాల్లో సోదాలు జరుపుతున్నామని, దాడిలో ప్రమేయమున్న వారిని గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో దర్యాప్తు సాగిస్తున్నామని ఎన్ఐఏ తెలిపింది. కాగా, డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనయి అ÷-దదెకు తీసుకున్న రెండు నివాసాలను కూడా ఢిల్లీ పోలీసులు తాజాగా గుర్తించారు. తప్పుడు సమాచారం ఇచ్చి ఆ ఇళ్లను చాలాకాలంగా గనయి వాడుకుంటున్నాడు. తాను మాజీ సర్పంచ్‌నని, పండ్ల వ్యాపారం చేయాలనుకుంటున్నానని ఆ ఇంటి యజమానికి గనయి చెప్పినట్టు,

ఏప్రిల్ నుంచి జూలై వరకూ నెలసరి అ÷-దదెగా రూ.8,000 చొప్పున చెల్లించినట్టు గుర్తించారు.అ ప్రాంతానికి నాలుగు కిలోమీటర్ల దూరంలోనే అల్-ఫలా యూనివర్శిటీ ఉంది. అరెస్టు ముందు వరకూ అందులోనే గనయి పనిచేశాడు.

# ఎస్సీ, ఎస్టీ బాధితులకు అన్ని విధాల న్యాయం చేస్తాం

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, నవంబరు 29(నంది పత్రిక):- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన బాధితులకు జిల్లా యంత్రాంగం సహకారం అందించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఆమె అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, డోన్ ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, వెంకటేష్ నాయక్, మురళి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ%-%ఎస్టీ కేసుల విషయంలో బాధితుల పట్ల అధికార యంత్రాంగం తక్షణ స్పందనతో ముందుకు రావాలని సూచించారు. కమిటీ సభ్యులు చేసిన సూచనలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గాజులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ, మందులు అందకపోతున్నాయన్న సభ్యుల ఆందోళనపై స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం నుంచి 600 రకాల మందులు నిరంతరాయంగా సరఫరా అవుతున్నందున మందుల కొరతను తక్షణమే నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత ప్రభుత్వం ఆమోదం తెలిపిన 125 విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను మార్చ్ 31లోపు పూర్తి స్థాయిలో ప్రారంభించే దిశగా పనులు జరుగుతున్నాయని వివరించారు. గర్భిణీ స్త్రీల డెలివరీల విషయంలో అధిక శాతం సిజేరియన్ చేస్తున్న మూడు ప్రైవేటు ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 54 శాతం వరకు సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని చెప్పారు.




ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2025 వరకు 343 మంది నిందితులపై ఎఫ్ఐఆర్లు నమోదై, 570 మంది బాధితులకు రూ. 7.84 కోట్లు పరిహారం అందించామని చెప్పారు. అలాగే సెప్టెంబరు 2025 నుంచి నవంబరు 2025 వరకు 22 ఎఫ్ఐఆర్లు నమోదై, 69 మంది బాధితులకు రూ. 90.12 లక్షలు పంపిణీ చేసినట్లు కలెక్టర్ వివరించారు. సఫాయి కర్మచారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు సకాలంలో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మహానంది దేవస్థానంలో ఔట్సోర్సింగ్ స్కావెంజర్లకు వేతనాలు ఇవ్వడం లేదన్న సభ్యురాలు చెన్నమ్మ అభ్యర్థనపై కలెక్టర్ స్పందిస్తూతాను స్వయంగా మహానంది దేవస్థానాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. సఫాయి కర్మచారులకు బ్లౌజులు, మాస్కులు, సబ్బులు, ఆయిల్, చెప్పులు తదితర అవసరమైన రక్షణ సామగ్రిని అందించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎఫ్ఐఆర్ నమోదు విషయంపై బాధితులు స్వయంగా ముందుకు రాకపోవడం ఒక కారణమని, పోలీసులకు తెలిసిన కేసులన్నింటినీ క్షేత్రస్థాయిలో విచారణ చేసి న్యాయం జరిగేలా చూసుకుంటామని ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు.

# గ్రామీణ స్థాయిలో ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకుని పరిష్కారానికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




కర్నూలు, నంది పత్రిక.....గ్రామీణ స్థాయిలో ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకుని పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు..శనివారం స్థానిక కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అఖిల భారత సర్వీస్ లకు చెందిన అధికారులు శిక్షణ నిమిత్తం కర్నూలు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ అఖిల భారత సర్వీస్ లకు చెందిన అధికారులు శిక్షణ నిమిత్తం కర్నూలు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా వారు గ్రామాల్లో పర్యటించినప్పుడు శానిటేషన్ ఏ విధంగా ఉంది, పిల్లలకి వడ్డిస్తున్న మిడ్ డే మిల్స్ ఏ విధంగా ఉంది, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ ఎలా ఉంది, అని ఆరా తీశారు.. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ బాగుందని, పిల్లలకి వడ్డిస్తున్న మిడ్ డే మిల్స్ బాగుందని, శానిటేషన్ కొంత మెరుగు పడాలని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ వివరించారు.. క్షేత్ర స్థాయి పర్యటనల వల్ల సమస్యలు తెలుస్తాయని, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందువల్ల, సమస్యలపై దృష్టి సారించి, ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ అఖిల భారత సర్వీసుల అధికారులకు సూచించారు..సమావేశంలో అఖిల భారత సర్వీస్ లకు చెందిన అధికారులు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# డిసెంబర్ 3 న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహణ

**నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**
**హాజరుకానున్న వెయ్యి మంది పైగా దివ్యాంగులు**
**నూతన వస్త్రాలు, అవసరమైన వారికి చక్రాల కుర్చీలు,కుట్టుమిషన్లు, వినికిడి యంత్రాల పంపిణీ**

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 29 ( నంది పత్రిక ) నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ,నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో డిసెంబర్ మూడవ తేదీ స్థానిక ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య శనివారం సంఘం కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో తెలిపారు. వెయ్యి మంది పైగా దివ్యాంగులు ఈ ఉత్సవంలో పాల్గొంటున్నారని, వచ్చిన వారందరికీ నూతన వస్త్రాలు, అవసరమైన వారికి చక్రాల కుర్చీలు, మోటార్ తో పని చేసే కుట్టుమిషన్లు,వినికిడి యంత్రాలు, చంక కర్రలు, దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు,ప్రత్యేక పాఠశాలల విద్యార్థులకు నిత్యావసర వస్తువుల కిట్లు దాతల సహకారంతో అందజేయడం జరుగుతుందని తెలిపారు. హాజరైన వారికి ఓంకార క్షేత్రంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం భోజన ఏర్పాట్లు చేశారని తెలిపారు. దివ్యాంగులకు సహకరించడానికి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్.సి.సి.క్యాడెట్లు పాల్గొంటున్నారని వివరించారు. రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్,



అధికారులను, ఐఎంఏ, లయన్స్ క్లబ్ ప్రతినిధులను ఈ ఉత్సవంలో పాల్గొనాలని ఆహ్వానించినట్టుగా తెలిపారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం లో పాల్గొనవలసిందిగా నంద్యాల ప్రాంతంలోని దివ్యాంగులను ఆహ్వానించారు. ఈ పాత్రికేయ సమావేశంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య,ఉపాధ్యక్షులు వెంకటరావు,ప్రధాన కార్యదర్శి రామలింగం,కార్యాలయ కార్యదర్శి అలా మధు,సంయుక్త కార్యదర్శులు ఇంతియాజ్,వీర భరతుడు,కార్యవర్గ సభ్యులు చలపతి,దుర్గారావు దుర్గారావు,కరీముల్లా పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల బ్యూరో, నవంబరు 29 (నంది పత్రిక):- జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణను అత్యంత ప్రాధాన్యంతో తీసుకుంటూ, వాటి నివారణకు కఠిన చర్యలు చేపట్టనున్నట్టు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ తో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎస్సీ/ఎస్టీ కోర్టు %-% కర్నూలు) వై. శ్రీహరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల, డోన్ ఆర్డీఓలు, మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ... మత్తు పదార్థాల అరికట్టడంలో మొత్తం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన పర్యవేక్షణతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని, విద్యాసంస్థల స్థాయిలోనే నివారణ చర్యలు బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి నేరుగా సమాచారం సేకరించేందుకు ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నర్స్ నెంబరు (9552300009) వంటి పద్ధతులను అమలు చేస్తుందనీ, ఈ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వచ్చిన సమాచారం మేరకే జిల్లాలకు ర్యాంకింగ్ ఇవ్వబడుతోందన్నారు. మత్తు పదార్థాల విక్రయం, వాడకం, రవాణాపై ఎప్పటికప్పుడు గమనిస్తూ పర్యవేక్షణను మరింత బలపరచాలని పోలీసు, ఎక్సైజ్ అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల స్థాయిలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణలో మూలాలను గుర్తించి అరికట్టడం అత్యంత కీలకమైందని, దీనివల్ల పెద్ద సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యాసంస్థల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, చర్యలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజల్లో చైతన్యం పెంచుతున్నామని చెప్పారు. రైల్వే స్టేషన్లు, రవాణా వాహనాలు, ప్రజా ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతున్నాయని ఎస్పీ వివరించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 5,781 కేసులు నమోదు చేసి, నిందితుల నుండి రూ. 4,95,830 రూపాయలను వసూలు చేసినట్టు వెల్లడించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ఆదివారం సాయంత్రానికి పూర్తి.



**శాఖలు వారీగా కేటాయించిన పనులు వేగవంతం చేసి, పూర్తిస్థాయిలో నివేదిక అందించాలి.**
**రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చి, తిరిగి వెళ్ళేవరకు అధికారులు అప్రమత్తంగా, అత్యంత బాధ్యతతో విధులు నిర్వహించాలి.**
**రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ముఖ్యమంత్రి కార్యాలయం అధికార్లు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.**

ఏలూరు/ఉంగుటూరు,చీఫ్ బ్యూరో నవంబరు 29: నంది పత్రిక ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను శనివారం సాయత్రం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, సంబంధిత అధికారులులతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక మరియు కేదరు సమావేశ సభాస్థలి, గోపినాథపట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్లు లబ్ధిదారులు గృహాలను, తదితర ప్రాంతాలను పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిసెంబరు 01వ తేదీన (సోమవారం) ఉంగుటూరు మండలం పర్యటన ఖరారు అయిన నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లును ఆదివారం సాయంత్రానికి పూర్తిచేస్తామని అన్నారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెం హెలిప్యాడ్, నల్లమాడు ప్రజావేదిక మరియు కేదర్ సమావేశ సభాస్థలి, గోపినాథ పట్నం యన్టీఆర్ బరోసా సామాజిక పింఛన్లు పంపిణీ మరియు లబ్ధిదారులు గృహాలు, తదితర ప్రాంతాలను పరిశీలించామని తెలిపారు. ఏక్కడ ఏఒక్క చిన్న పొరపాటు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల అధికారులు కేటాయించిన పనులు పూర్తి చెయ్యుటలో నిమగ్నమై ఉన్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదివారం సాయంత్రానికి పూర్తి చెయ్యాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన అసాధారణ భద్రతా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. హెలిప్యాడ్, లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ గృహాలు, ప్రజావేదిక, తదితర ప్రాంతాలు, ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలకు, కాన్వాయ్ మార్గాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి జల్లెడ పట్టామని అన్నారు. పర్యటనలో ఏటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లును కట్టుదిట్టం చేశామని అన్నారు. పర్యటన పూర్తయ్యేంత వరకు నిరంతరం భద్రతా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.జిల్లా కలెక్టరు వెంట జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఏఎస్పీలు నక్కా పూర్ణచంద్రరావు, ఆర్.సుస్మిత, ఏలూరు ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిఎస్పీ లు, జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమద్ భగవద్గీత కంఠస్త తాత్పర్య పోటీలు.



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 29. ( నంది పత్రిక ) నంద్యాలలోని శ్రీ రామచంద్ర మిషన్ ఆశ్రమం నందు శ్రీమద్ భగవద్గీత గంటస్థ తాత్పర్య సహిత పోటీలు నిర్వహించబడ్డాయి నంద్యాల జిల్లాలోని పలు స్కూలు సుమారు 320 మంది పిల్లలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణీతలుగా దివి హైగ్రీవాచార్యులు గారు రిటైర్డ్ జడ్జి శివప్రసాద్ గారు గీతా లక్ష్మీ గారు డాక్టర్ రమణ మూర్తి గారు, దత్తన్న గారు మరియు వి రమేష్ గారు వ్యవహరించారు విజేతలకు విజేతలకు బహుమతులు అందజేశారు నంద్యాల జిల్లా శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సుజల గారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు జూనియర్ విభాగంగా 6వ తరగతి నుంచి పదవ తరగతి వరకు సీనియర్ విభాగంగా పోటీలు జరిగాయి ప్రోత్సాహక బహుమతులు 20 మంది విద్యార్థులకు హార్ట్ఫుల్నెస్ ఇన్స్టిట్యూట్ వారి గీతోపదేశం వర్క్ బుక్ ను బహుమతిగా ఇచ్చారు అందరి పిల్లలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్మరియు పెన్నులు అందజేశారు ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీమతి రాణి గారు మరియు ఫైనాన్స్ కమిటీ మరియు వాలంటీర్ల సహకారంతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది మధ్యాహ్న భోజనాలందరూ ఆస్వాదించడం కూడా జరిగింది తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది




# డిసెంబర్, 13న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి



కర్నూలు నంది పత్రిక.....కర్నూలు జిల్లా న్యాయమూర్తుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి. స్థానిక జిల్లా కోర్టు లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో వచ్చే నెల డిసెంబర్ 13 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న సివిల్ మరియు రాజీ కాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను డిసెంబర్ 13 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్లను చేసి ఎక్కువ కేసులు పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల న్యాయమూర్తులు పాల్గొన్నారు.



నంది పత్రిక



# అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు



## నగరపాలక అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్

## రహదారుల విస్తరణ పనులు మరింత వేగవంతం చేయండి

## పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్ అభివృద్ధికి ప్రతిపాదనలు

**కర్నూలు నంది పత్రిక....** నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, టెండర్ల ద్వారా పనులు పొందినప్పటికీ ప్రారంభించని గుత్తేదారులపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్ అధికారులకు ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి నగరపాలక అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, సంబర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల్లో పిపిపి ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజలకు అధునాతన సౌకర్యాలు, కార్పొరేషన్‌కి ఆదాయం వచ్చేలా రూపకల్పన చేసిన ప్రతిపాదనలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ప్రతినిధులు వివరించారు. తాగునీటి సరఫరా మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, గుత్తేదారుల సమస్యలు పరిష్కరిస్తూనే ఉన్నప్పటికీ జాప్యం జరుగుతుండటంపై అసహనం వ్యక్తం చేశారు. అలసత్వం వహిస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవడంలో ఉదాసీనత తగదని హితవు పలికారు. ఇతర శాఖలతో సమన్వయం పెంచుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని, కల్లూరు దర్వాజ వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. కార్పొరేషన్ ఆదాయం పెంపునకు కృషి చేయాలని, ఎల్‌ఆర్‌యస్, బిపియస్ పథకాలను ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు



ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, నగర అభివృద్ధి విషయంలో ఏ అవకాశాన్నీ వదలకుండా ప్రగతిని సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను ఆకర్షణీయంగా, అధునాతన సాంకేతిక అంశాలతో ఆహ్లాదకర వాతావరణంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. సంబర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల అభివృద్ధికి ఐకానిక్ టవర్, భవన సముదాయాల ఏర్పాటు వంటి అంశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జ్ సీపీ బి.వెంకటరమణ, ఆర్‌ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏపీయస్‌పిడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "హిట్ అండ్ రన్ కేసులపై డిస్టిక్ లెవెల్ అధికారులతో సమీక్ష సమావేశము



**కర్నూలు నంది పత్రిక....** సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు బి. లీలా వెంకట శేషాద్రి న్యాయ సేవా సదన్ నందు "హిట్ అండ్ రన్ కేసులపై శనివారం డిస్టిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్" నిర్వహించడం జరిగినది. కర్నూలు, మరియు నంద్యాల జిల్లాల్లోని హిట్ అండ్ రన్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం త్వరగా అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. హిట్ అండ్ రన్ కేసుల వేగవంతమైన ప్రక్రియకు సంబంధించి జిల్లాస్థాయి కమిటీలతో సమన్వయం చేసుకొని హిట్ అండ్ రన్ కేసుల క్లైముల వేగవంతమైన ప్రక్రియ కోసం మరియు జనరల్ ఇన్సూరెన్సుకు క్లైములను సమర్పించడం కోసం రెవిన్యూ, పోలీస్ మరియు బీమా కంపెనీలతో సమన్వయం చేసుకోవాలని అలాగే హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు లేదా వారిపై ఆధారపడిన వారికి అర్హత ప్రకారం పరిహారం చెల్లింపు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్స్, డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్స్, డిటి ఆర్ బి అధికారులు, డి ఎం అండ్ హెచ్ ఓ అధికారులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.



# దిత్వా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి..!

## టెలికాన్ఫిరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## కలెక్టరేట్ తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ ల ఏర్పాటు

**కడప, చీఫ్ బ్యూరో నవంబర్ 29 :నంది పత్రిక** దిత్వా తుఫాన్ ప్రభావం జిల్లాపై కూడా వుండనుండడంతో అప్రమత్తంగా ఉండాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. దిత్వా తుఫాను పరిస్థితులను ఎదుర్కొనే చర్యలు, సంసిద్ధతపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తుఫాను ప్రభావం కారణంగా ఎదురయ్యే ఎలాంటి పరిణామాలనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లాయంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ముందస్తు జాగ్రత్తగా అధికారులు మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గట్ల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాలు అధికంగా కురిస్తే రిజర్వాయర్లు, నదులు, వాగులు, వంకలు, చెరువులు.. ఉప్పొంగే అవకాశాలు ఉన్నందున.. పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు సంబందిత సిబ్బందితో 24 గంటలు సిద్ధంగా ఉండాలన్నారు.

ఇరిగేషన్ అధికారులు, ఇంజనీర్లు చేపట్టాల్సిన భద్రతా చర్యలపై అలర్ట్ గా ఉండాలన్నారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి కార్య స్థానాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అన్ని రెవెన్యూ డివిజన్ల పరిధిలో పోలీసు, అగ్నిమాపక సిబ్బందితో పాటు.. రెస్క్యూ టీమ్ ను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై రైతులను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా పాడి, పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు బాధ్యత వహించాలలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే.. వెంటనే దానిని పునరుద్ధరించేలా చర్యలు చేయపట్టాలన్నారు. అన్ని మండలాల్లో తహశీల్దార్లు తాత్కాలిక పునరావాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీహెచ్ సిలలో సకాలంలో డాక్టర్లు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని, బాలింతలు, గర్భిణీలను సురక్షితమైన ప్రాంతాల్లో ఉంచి ప్రత్యేక సంరక్షణ అందివ్వాలన్నారు. అవసరమైన మందులను అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు చేపడుతున్న ముందస్తు సంసిద్ధత ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అత్యవసర సహాయ సమాచార నిమిత్తం 29-11-2025 నుండి 04-12-2025



వరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంలో 21 మంది సిబ్బందికి 3 షిఫ్టుల్లో 24/7 విధులను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ నెంబర్లను సద్వినియోగం చేసుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 – 246344

ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 – 295990

ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762

ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849

ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 98499 04111

పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లతో పాటు ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు కానీ ఫోన్ ద్వారా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# చెన్నుపల్లిలో 50 లక్షల రూతో సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఇన్చార్జి రితీష్ రెడ్డి



**కలసపాడు నవంబర్ 29 (నంది పత్రిక):** కలసపాడు మండలం చెన్ను పల్లె పంచాయతీ చెన్నుపల్లి గ్రామంలో సుమారు 50 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులను బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ ఇంచార్జ్ రితేష్ కుమార్ రెడ్డి శనివారం రాత్రి శంకుస్థాపన చేయడం జరిగింది.... ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ బద్వేల్ తాలూకాలో చెన్నుపల్లి గ్రామం శ్రీ క్రీస్తు శేషులు బిజీ వేముల వీరారెడ్డి కి ముఖ్యమైన గ్రామం ముఖ్యమైన గ్రామం ఆనాటి నుండి ఈనాటి వరకు మా కుటుంబం వెంట నడిచిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఆదరించినందుకుమా కుటుంబం వెంట నడిచిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం గ్రామాలలో గ్రామాలలో ఏ సమస్య అయినా ఉంటే పార్టీ దృష్టికి తీసుకువస్తే తొందరగా పరిష్కరిస్తామని తొందరగా పరిష్కరిస్తామని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో మహబూబ్ మహబూబ్ మండల పార్టీ అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షుడు ఏపీ రాష్ట్ర రోడ్డు డెవలప్ డైరెక్టర్ సాధన కారి రంతు, మన్యం మల్లికార్జున్రెడ్డి గ్రామానికి చెందిన ఎక్కలూరు రవి పెద్ద రోశయ్య చంద్రుడు మొదలైన వారు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం



## రూ.1.61 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన

## ఏ, బి, సి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో నగరాభివృద్ధికి నాంది

**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు నగరాభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం, స్థానికంగా తాము చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తున్నామని, ఇటువంటి సమయంలో కొందరు తమపై చేస్తున్న దుష్ప్రచారం తగదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు 18, 8, 45వ వార్డుల్లో రూ.1.61 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి, చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి భూమిపూజలు నిర్వహించారు. 18వ వార్డు జొహరపురం కేసీ కెనాల్ ప్రక్కనున్న క్రైస్తవుల స్మశాన వాటికలో రూ.18 లక్షలతో మౌలిక వసతుల కల్పనకు, 8వ వార్డు పెద్ద పడఖాన కమ్యూనిటీ హాల్ వెనుక దండేగేరి ప్రాంతాల్లో రూ.62 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణానికి, 45వ వార్డు వెంకటరమణ కాలనీ%–%ప్రేమ్‌నగర్ కాలనీల్లో రూ.49 లక్షలతో సీసీ రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "పండ్లు కాసే చెట్టుపైనే రాళ్లు పడతాయి" అనే సామెతను ఉదాహరించారు. పనిచేస్తున్న తమపైనే అవాస్తవాలు, దుష్ప్రచారం జరుగుతోందని మండిపడ్డారు. నగరాభివృద్ధి పరంగా హైకోర్టు బెంచ్ నగర నడిబొడ్డున ఏర్పడటం ఎంతో ముఖ్యమని, ఏ%–%బి%–%సి క్యాంపుల్లో ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా కర్నూలు అభివృద్ధి గురించే ఆలోచన మొదటుంటుందని, గతంలో కర్నూలు కోసం కేంద్ర మంత్రులను కలిసి వచ్చిన దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమని, ప్రజల ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని పత్రికలు ప్రచారం చేస్తున్న అవాస్తవ కథనాలను న్యాయస్థానాల్లో పోరాడతామని స్పష్టం చేశారు. ఓర్వకల్లులో వేల కోట్ల పెట్టుబడులు, వేలాది యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్న సమయంలో కొందరు దీన్ని కూడా ఓర్వలేక విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు.

జిల్లా అభివృద్ధికి చంద్రబాబు పూర్తిగా కట్టుబడి ఉన్నారని మంత్రి తెలిపారు. నగరంలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని, గత పాలకులు పూర్తి మౌలిక సదుపాయాల కల్పనను విస్మరించారని పేర్కొన్నారు. క్రైస్తవ స్మశాన వాటికను గతంలో తమ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చేశామని, ఇప్పుడు మళ్ళీ తామే అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు పరమేష్, మాణిక్యమ్మ, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ట్రాన్స్‌జెండర్ గుర్తింపు సర్టిఫికెట్ల పంపిణీ

## ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,



**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈరోజు ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరంలో ట్రాన్స్‌జెండర్ గుర్తింపు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 17 మంది దరఖాస్తుదారుల్లో 16 మంది అర్హులుగా తేలగా, అందరికీ ఈరోజే సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది అని అన్నారు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సామాజిక%–%ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతగానో వాటికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. గుర్తింపు సర్టిఫికెట్లు పొందడం ద్వారా విద్య, వైద్యం, ఉద్యోగావకాశాలు మరియు ఇతర సంక్షేమ పథకాల లబ్ధి అందుకోవచ్చని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్యశాల సిబ్బందికి అధికారులు అభినందనలు తెలిపారు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకోసం ఇలాంటి కార్యక్రమాలు ముందూ కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ ప్రశాంత్,విజయ మహిళ మండలి ప్రోగ్రామ్ మేనేజర్ విజయ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాను ప్రభావంతో తమిళనాడులో భారీ వర్షాలు

దిత్వా తుఫాను ప్రభావంతో తమిళనాడులోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా పలు విమాన సర్వీసులను రద్దు చేశారు. ఇండిగో, ఎయిరిండియా సంస్థలు ఇప్పటికే ప్రయాణికులకు సూచనలు జారీ చేశాయి. ప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించింది. భారీ వర్షాల నేపథ్యంలో వివిధ జిల్లాలకు నడిచే 54 విమాన సర్వీసులను రద్దు చేసినట్లు చెన్నై విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయానికి బయలుదేరే ముందు విమాన సర్వీసు స్టేటస్‌ను పరిశీలించుకోవాలని ఎయిరిండియా, ఇండిగో సూచించాయి. భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా చెన్నైతో సహా దక్షిణాది నగరాల నుంచి రాకపోకలు సాగించే సర్వీసులపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయా సంస్థలు పేర్కొన్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కూడా అప్రమత్తమైంది.

# రాయలసీమ జిల్లాల యంగ్ కమ్యూనిస్టు సదస్సును జయప్రదం చేయండి : సంతోష్ కుమార్



**కర్నూలు నంది పత్రిక.....** డిసెంబర్ 19వ తేదీన కర్నూల్ నగరంలో జరిగే రాయలసీమ జిల్లాల యంగ్ కమ్యూనిస్టు సదస్సును జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గండల సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు శనివారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ రాయలసీమ జిల్లాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం నుండి దేశానికి ప్రధానమంత్రిని రాష్ట్రపతిని, కేంద్ర మంత్రులను, ముఖ్యమంత్రులను అందించినప్పటికీ అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు ఈ జిల్లాలోని యువత ఉన్నత చదువులు చదివి ఉపాధి కోసం బెంగళూరు ముంబై చెన్నై ఢిల్లీ వంటి ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఈ ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు సాధించకపోవడం పాలకుల నిర్లక్ష్యమన్నారు, ఈ జిల్లాలో నిత్యం కరువు నిలయం అవుతున్నాయని తక్కువ ఖర్చులతో పూర్తయ్య ప్రాజెక్టుల పైన కూడా పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎడారిగా మారి ప్రమాదం ఏర్పడిందన్నారు విభజన హామీలలో భాగమైన కడప స్టీల్ ప్లాంట్ గురించి ప్రభుత్వాలు మారుతా ఉన్న శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పెట్టడం లేదని ఆయన విమర్శించారు 2024 ఎన్నికలకు ముందు నారా చంద్రబాబు నాయుడు నూతన పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చి అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తా ఉన్న ఇప్పటివరకు ప్రకటనలకే పరిమితమయ్యారు తప్ప యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కావున రాయలసీమ యువతకు జరుగుతున్న అన్యాయాల పట్ల పాలకుల నిర్లక్ష్యం పట్ల యువతలో చైతన్యం కలిగించి ఉపాధి హక్కును సాధించడం కోసం డిసెంబర్ నెల 19 వ తేదీన యంగ్ కమ్యూనిస్టు పేరుతో కర్నూల్ లో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులు రోషన్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య గారు పాల్గొంటున్నారని ఈ సదస్సులో రాయలసీమలో నూతన పరిశ్రమల స్థాపన కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు సాగించడానికి వేదిక కానంది కావున ఈ సదస్సు కూడా రాయలసీమ జిల్లాల నుండి అధిక సంఖ్యలో ఏఐవైఎఫ్ నాయకులు కార్యకర్తలు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాముడు, తిరుపతి జిల్లా కార్యదర్శి రామకృష్ణ, అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ వెంకటేశు, కడప జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, నంద్యాల జిల్లా అధ్యక్షులు రణత్, కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, జిల్లా ఆఫీస్ బేరర్స్ బిసన్న, రమేష్, రాజు, రాజీవ్, నాగరాజు

# స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా వైభవం





**గోపవరం, నవంబర్ 29 (నంది పత్రిక ):** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలం వల్లేరవారిపల్లె గ్రామంలో ఉన్న స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మార్గశిర మాసం రెండవ శనివారం సందర్భంగా ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు భక్తిపారవశ్యంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అభిషేకంతో ప్రారంభమైన కార్యక్రమంలో స్వామి%-%అమ్మవారిని అద్భుతమైన అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాన్ని సందర్శించిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులు మాట్లాడుతూ ు "దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి, భోజన సౌకర్యాలు అందుబాటులో ఉండటం ఎంతో అనుకూలంగా ఉంది. ప్రతి శనివారం జరిగే పూజలు, అలంకరణలు మనసుకు ఎంతో శాంతి కలిగిస్తాయి. అనారోగ్య సమస్యలపై స్వామి వారు జాగ్రత్తలు, సూచనలు తెలియజేస్తూ మనకు ధైర్యం నింపుతున్నారు. మా సమస్యల పరిష్కారానికి తగిన పూజలను సూచించడమే కాకుండా ఎప్పటికప్పుడు భక్తులకు అందుబాటులో ఉంటున్నారు" అని తెలిపారు. ఈ సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని కలసపాడు మండలం తెల్లబాడు గ్రామానికి చెందిన శిరిగిరి వీరయ్య, ధర్మపతి వీరమ్మ కుటుంబ సభ్యులు నిర్వర్తించారు. కార్యక్రమంలో పలువరు ప్రముఖులు, గ్రామ పెద్దలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# డిసెంబర్ 5 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహణ

## ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధం బలపరచడమే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ముఖ్య ఉద్దేశ్యం

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక....** ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 5 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందని, మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు విద్యార్థులు, తల్లితండ్రులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మెగా %ాటీ% (పేరెంట్ టీచర్స్ మీటింగ్) 3.0 అంశంపై జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 డిసెంబర్ 5 వ తేదీన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు అన్నీ కలిపి మొత్తం 1468 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరగబోతుందన్నారు.... ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను, తల్లి తండ్రులను , పూర్వ విద్యార్థులను, సామాజిక కార్యకర్తలకు, దాతలను ఆహ్వానిస్తున్నామన్నారు... ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధం బలపరచడమే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు...ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే వేదిక ఈ కార్యక్రమం అని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు, వారి మానసిక వికాసం ఎలా ఉంది, ఎక్కడ బలహీనంగా ఉన్నారు, స్పోర్ట్స్ లో ఎలా ఉన్నారు, ఏ విషయాలలో బాగా సపోర్ట్ చేస్తే పైకి వచ్చే అవకాశం ఉంటుందనే విషయాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియచేయడంతో పాటు విద్యార్థులకు సంబంధించిన విషయాలను తల్లితండ్రుల నుండి తెలుసుకుని పరస్పరం విద్యాభివృద్ధి కి కృషి చేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థుల ప్రగతి, ప్రవర్తనపై చర్చ జరుగుతుందన్నారు. తల్లిదండ్రులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందచేసి విద్యార్థుల హాజరు, మార్కుకు, ఆరోగ్య వివరాలను అందచేయడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు ఉంటాయని, కిట్ కు, సైన్స్ ప్రాజెక్టుల వంటి ఎగ్జిబిషన్ ల ప్రదర్శనలు ఉంటాయన్నారు.. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 13 రకాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 5 వ తేదిన ఉదయం 9 గంటలకు మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సందర్భంగా అమ్మాయిలు సెల్ఫ్ డిఫెన్స్ ఎలా చేసుకోవాలనే అంశం మీద అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో డ్రాప్ ఔట్ శాతం ఎక్కువగా ఉందని, వాటిని తగ్గించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి డ్రాప్ ఔట్ శాతం తగ్గించాలని సూచించమన్నారు. అదే విధంగా బాల్య వివాహాలు చేస్తే ఎటువంటి సమస్యలు తలెత్తుతాయి అనే విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించామన్నారు. ముఖ్యంగా 7, 8, 9 వ తరగతి విద్యార్థులకు బాల్య వివాహాల పై, సెల్ఫ్ డిఫెన్స్, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ ల మీద పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని హెడ్ మాస్టర్ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. ప్రతి పాఠశాలల్లో ఒక మహిళా ఉపాధ్యాయురాలిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇళ్లలో పిల్లలకు పెళ్లి విషయం గురించి చర్చిస్తున్నట్లయితే, ఆ విషయాన్ని నోడల్ అధికారికి చెప్పే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు .. డ్రాప్ ఔట్ తగ్గడంతో పాటు 10 వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. డిసెంబర్ 5వ తేదీ నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తి అవగానే 10 వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా 100 రోజుల ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. 10 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, సాయంత్రం సమయంలో స్నాక్స్ ఏర్పాటు చేసి, ఎక్కువ సేపు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు..అంతకు ముందు కలెక్టర్ ఎమ్ఈఓ, హెడ్ మాస్టర్ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు..ప్రెస్ కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, సమగ్ర శిక్ష పిఓ లోక్ నాథ్ పాల్గొన్నారు...

# పి అర్సీ కమిషన్ వెంటనే వేయాలి... యుటిఎఫ్

## 2010 కి ముందు నియామకమైన వారికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి



**బనగానపల్లె నవంబర్ 29 నందిపత్రిక** ప్రభుత్వం 12 వ పి అర్సీ కమిషన్ వెంటనే వేసి డి ఏ లు విడుదల చేయాలని బనగానపల్లె యుటిఎఫ్ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం వారు బనగానపల్లె ప్రాంతీయ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షులు ఎన్ ప్రతాప్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్ సహాధ్యక్షులు సత్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని డిఏలు విడుదల చేయాలని ఉపాధ్యాయులకు బోధనేతరగా పనులను అప్పగించరాదని డిమాండ్ చేశారు.220 రోజులు తక్కువైతే రెండవ శనివారాలలో పని దినంగా పాఠశాల నిర్వహిస్తామని ,లేకుంటే రెండవ శనివారాలు సెలవు ఇవ్వాలని పదో తరగతి నూరు రోజుల ఆక్షన్ ప్లాన్ లో ఆదివారం తరగతులు లేకుండా విద్యార్థులకు సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు నివ్వాలని కోరారు .సుప్రీంకోర్టు ఇచ్చిన టెట్ తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయడంలో అలసత్వం వహిస్తుందన్నారు .ఇప్పటికే యుటిఎఫ్ మరియు ఇతర ఉపాధ్యాయ సంఘాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ ధగలుపరిచారు .టెట్ కు సంబంధించి తాలూకా ,జిల్లా స్థాయిలలో నిరసన కార్యక్రమాలు ఉంటాయని ,జనవరి నెలలో జాతీయస్థాయిలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి సుధాకర్ ,ఎం విజయకుమార్, వై సుంకన్న, వై మనోహర ,కేఎం నాగరాజు, పూజారి శ్రీనివాసులు ,వీర కుమార్ రెడ్డి ,కలింగేరి గోపాల్, కే మల్లికార్జున ,లక్ష్మీ నాయక్, సుధాకర్ పాల్గొన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## గోకులపాడులో ఘనంగా 'రైతన్న మీకోసం' కార్యక్రమం

## ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల కరపత్రాల పంపిణీ

## పాణ్యం నియోజకవర్గ యువనేత గౌరు జనార్ధన్ రెడ్డి



**కల్లూరు నంది పత్రిక.....** కల్లూరు మండల పరిధిలోని ఏ గోకులపాడు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు, రాయితీలతో రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పాణ్యం నియోజకవర్గ యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. కల్లూరు మండలం గోకులపాడు గ్రామంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరు జనార్ధన్ రెడ్డి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదాతల శ్రేయస్సే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలు గూడాలను అభివృద్ధిని పట్టించుకోని మంత్రి

**ములుగు జిల్లా బ్యూరో నవంబర్ 29( నంది పత్రిక):** ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతం మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీలు ఉండగా ఆదివాసి గిరిజన గ్రామాల పై వివేక్షత చూపుతో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా మంజూరు అయినా 4 685.20 కోట్ల లక్షల రూపాయల నిధులు గిరిజన గ్రామాల అభివృద్ధికి ఇచ్చినవి వాటిని అడ్డుకుంటూ గిరిజనులు ఉన్న వీధులకు గిరిజన గూడాల గ్రామాలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకుంటూ రాజకీయ లాబింగ్ చేస్తూన గిరిజనేతరులు వారు రాజకీయంగా ఆర్థికంగా ఉన్నందున మొత్తం గిరిజనేతరుల ఉన్న రోడ్లు వీధులు గిరిజనేతరులు ఉన్న గ్రామాల పేర్లు ఇచ్చినారు వాటిని వెంటనే నిలుపుదల చేసి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాల ప్రకారం గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని పంచాయతీ రాజ్ %ఢ% గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ను కోరుతున్న ఆదివాసి సంఘాలు గిరిజన ప్రాంతంలో గిరిజన ట్రైబల్ ఏరియాలో వి.టి.డి.ఏ. ల ద్వారా అన్ని రకముల పనులు రోడ్లు భవనములు మరియు ఇతర పనులు వర్క్స్ గిరిజనులకు ఇవ్వాలి వి.డి.సి.లు, గిరిజనేతరులకు ఇవ్వవద్దని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు కోరారు మంగపేట ఎంపీడీవో, బద్రునాయక్ ను, కలిసి మెమొరాండం ఇచ్చి వివరించడం జరిగింది జీవో ఆర్టి.నెం.109 జీవో ద్వారా తేది :18/06/2021 ప్రకారము ఏజెన్సీ ప్రాంతములో డెవలప్మెంట్ కొరకు మంజూరు అయిన నిధులు వి.టి.డి.ఏ. ద్వారా ట్రైబల్ ఏరియాలో గిరిజనులకు ఇవ్వాలి నాన్ ట్రైబల్ కు ఇవ్వవద్దు పేసా చట్టం 1998 పేసా చట్టం 2011 రూల్స్ ప్రకారము పేసా చట్టం గ్రామసభ పెట్టి గ్రామ సభ తీర్మానములు చేసిన తరువాత పనులు మొదలుపెట్టాలి.

# ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణం

## బదిలీ అయినా అధికారులకు ఘనంగా సన్మాన సభ




**ఆదోని ప్రతినిధి, నవంబర్ 29,నంది న్యూస్:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమైనది. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బదిలీ అయిన అధికారులకు ఘనంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సభను ఇన్చార్జ్ ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇన్చార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న జనార్ధన్ పదోన్నతి పై పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు బదిలీ అయ్యారు, అలాగే ఆదోని మండగిరి పంచాయతి సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ పదోన్నతి పై డిప్యూటీ ఎంపీడీవో గా నంద్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. శనివారం సాయంత్రం వీరిద్దరికీ స్థానిక ఎంపీడీవో కార్యాలయ అధికారులు సన్మాన సభ నిర్వహించారు. ముందుగా బదిలీ అయిన అధికారులను ఇన్చార్జ్ ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో మండల పరిషత్ అధికారులు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు వారిని ఘనంగా పూలమాలలు వేసి సన్మానించడం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్ట్ మహేష్ యాదవ్ పాల్గొని వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల్లో బదిలీలు సర్వసాధారణమని, ఓర్పు తోనే నేర్పు అనేది ఉంటుందని తెలిపారు. విధి నిర్వహణలో ఎంతో క్రమశిక్షణతో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి అధికారి కూడా కృషి చేయాలని తెలిపారు. బదిలీన ఆ ఇద్దరు అధికారుల సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఈలు ఏమునప్ప, మధుసూదన్ ఆచారి, ఇంచార్జ్ ఈఓఆర్డి మల్లికార్జున యాదవ్, ఏపీవో కృష్ణమూర్తి, బైచిగేరి కృష్ణయ్య, సర్పంచులు బైచిగేరి మహాదేవ, పాండవగల్ సర్పంచ్ వెంకటేశులు టిడిపి నాయకులు సాదాపురం శేఖర్, నెట్టేకల్ యువ నాయకులు దాసిరెడ్డి వీరారెడ్డి మరియు పంచాయతీ సెక్రెటరీ లు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదం పై తీవ్రంగా దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన పై కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..రోడ్డు ప్రమాదం పై అధికారుల తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ఆయన ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు...రెండు కార్లు ఢీ కొన్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులతో సహా ఐదుగురు మృతి చెందడం తనను తీవ్రంగా కలచి వేసిందని విచారం వ్యక్తం చేశారు... మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్న ఎంపీ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు...

# పీఎంఏవై-2.0 గ్రామీణ్ కింద అర్హత కలిగి, ఇల్లు లేని వారు నమోదు చేసుకొనుటకు చివరి అవకాశం

## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు, నంది పత్రిక.....** పీఎంఏవై-2.0 గ్రామీణ్ కింద గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగి, ఇల్లు లేని వారు నవంబర్ 30 వ తేదీ లోపు తమ పేరును నమోదు చేసుకునేందుకు చివరి అవకాశం అని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటి స్థలం లేని వారు సంబంధిత సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా తమ పేరు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇల్లు మంజూరు అయిన వారికి ప్రభుత్వం రూ.1.80 లక్షలకు మించి మంజూరు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 30వ తేదీ తర్వాత పేరు నమోదు చేసుకోవడానికి అవకాశం లేనందున, గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని వారు త్వరితగతిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆయా మండలాల ఎంపీడీవోలు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి అర్హత కలిగి, ఇళ్లు లేని వారి పేర్లు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 30.11.2025 తేదీ వరకే చివరి అవకాశం ఉన్నందున,అర్హులైన వారు ఈ అవకాశాన్ని.వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# చిత్తుగా ఓడిన సిగ్గులేదు

### చిత్తుగా ఓడిన సిగ్గులేదు - విమర్శలకు అది వేదిక కాదు - సీఎం ను విమర్శించే స్థాయి సాయి కీ లేదు

### దమ్మంటే జిల్లా కోసం పోరాడుదాం - సాయి ప్రసాద్ రెడ్డి పై ఉమాపతి నాయుడు ఫైర్





**ఆదోని ప్రతినిధి,నవంబర్ 29, నంది న్యూస్ :** 2024లో ఆదోని నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ని ఆదోని ప్రజలు చిత్తుగా ఓడించిన ఇంకా బుద్ధి రాలేదని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సోదరుడు ఉమాపతి నాయుడు అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లా సాధన కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా శనివారం ఉమాపతి నాయుడు సంఘీభావం తెలిపారు. ఈ సమావేశానికి కూడా మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి కూడా సంఘీభావం తెలపడానికి వచ్చి ఆ వేదికను విమర్శల వేదికగా ఏర్పాటు చేసుకున్నారని ఉమాపతి నాయుడు ధ్వజమెత్తారు. ఉమాపతి నాయుడు మాట్లాడుతూ జిల్లా సాధన కోసం ముస్లిం మైనారిటీలు తమ వంతుగా దీక్ష కు మద్దతుగా సంఘీభావం తెలపడానికి వచ్చారని దీన్ని ఆసరా చేసుకున్న సాయి ప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై విమర్శల వేదికగా చేసుకోవడంపై మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. మూడుసార్లు ఎమ్మెల్యే అయినా సాయి ప్రసాద్ రెడ్డి మారకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి చేసి ఉంటే 151 సీట్లు నుండి 11 సీట్లు ఎలా దిగజారుతారని, అదేవిధంగా సాయి ప్రసాద్ రెడ్డి ఆదోని అభివృద్ధి చేసి ఉంటే కేవలం 20 రోజుల్లో దాదాపు 20 వేల ఓట్లతో ఓడిపోయారు అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి అన్నారు. సాయి ప్రసాద్ రెడ్డికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి కాదని కేవలం సాయి ప్రసాద్ రెడ్డి ఒక నియోజకవర్గానికి చెందిన నాయకుడే తప్ప,ఈ దేశానికి నాయకుడు కాదని ఎద్దేవా చేశారు. సాయి ప్రసాద్ రెడ్డి మీరు చేసిన అరాచకాల వల్లే ఆదోని నియోజకవర్గం ప్రజలు నిన్ను ఎలా ఓడించారో రాత్రి సమయంలో నీ అంతరాత్మను అడగని తెలిపారు. గతంలో జగన్మోహన్ రెడ్డి జిల్లాల విభజన చేశారని చెబుతున్న సాయి ప్రసాద్ రెడ్డి అప్పుడు ఎందుకు ఆదోని జిల్లా చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు కేవలం రాజకీయ పబ్బం గడపడానికి చూస్తున్నారే తప్ప , ఇలా ప్రజల సాధన కోసం కృషి చేస్తున్న జాయింట్ యాక్షన్ కమిటీని వేదికగా చేసుకొని విమర్శల కురిపిస్తే చూస్తూ కూర్చోవడానికి తామేమి ఇక్కడ సిద్ధంగా లేమన్నారు. దమ్మంటే జిల్లా సాధన కోసం తమ వంతుగా కృషి చేస్తే,స్థానికంగా ఉన్న మనకు ఎంతో పేరు వస్తుందని తెలిపారు. అంతేగాని రాజకీయ లబ్ధి కోసం ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రంగస్వామి నాయుడు, గిడ్డి శంకర్, లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు శివప్ప, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, మధిరే వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణకు విస్తృత అవగాహన కార్యక్రమం





**కర్నూలు, నంది పత్రిక......** రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా కర్నూలు జిల్లా పోలీసులు విస్తృత చర్యలు చేపట్టారు. కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ఆదేశాల మేరకు, ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు.

**విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన:** కర్నూలు ఎపిఎస్పీ బెటాలియన్‌లోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలపై కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.ప్రజలకు రోడ్డు భద్రతపై సూచనలు: బైక్‌లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు ఈ వివరాలను పత్రికా ప్రకటనలో తెలియజేసింది.ఈ కార్యక్రమాల ద్వారా రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు కూడా పోలీసులతో సహకరించి, రహదారి భద్రత నియమాలు పాటిస్తే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని కోరారు.

## వంకెల పెద్ద పోలిరెడ్డి కి రాష్ట్ర సమన్వయకర్త పదవి

### బద్వేల్ మండలంలో నాయకుల సందడి, కేక్ కటింగ్‌తో సంబరాలు



**బద్వేల్, నవంబర్ 29 (నంది పత్రిక):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వయకర్తగా వంకెల పెద్ద పోలిరెడ్డి నియమితులైన సందర్భంగా బద్వేల్ మండలం అంతటా నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల వారీగా ఎం పీ పీ బుట్టి నరసింహ రెడ్డి, రాజుపాలెం పంచాయతీ సర్పంచ్ పోకల వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పోకల రమణారెడ్డి, సీనియర్ నాయకులు బుట్టి చిదానందం రెడ్డి, సంధ్య రేడిమేడ్ షాప్ యజమాని దామోదర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి రెడ్డి, యారవ గణపతి రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీను వాసు రాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి, గజమాలులతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ జెడ్పిటిసి, వంకెల చిన్న పోలిరెడ్డి, పుట్టాయిపల్లి సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి, మణ్యం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు తప్పనిసరిగా ఉద్యోగంలో చేరి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి.



**మొదటిసారిగా ఉద్యోగం పొందడం జీవితంలో ఒక మధురమైన అనుభూతి.**

**వికసిత్ భారత్ 2047 లక్ష్యసాధనలో యువత భాగస్వామ్యం కావాలి.**

**కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ.**

**భీమవరం చీఫ్ బ్యూరో నవంబర్ 29 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో భీమవరంలోని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు నిర్వహించిన మెగా జాబ్ మేళా సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర పీఏసీ చైర్మన్ భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఏపీ ఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన వారందరూ తప్పనిసరిగా ఉద్యోగంలో చేరి తమ ప్రతిభతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఉద్యోగం పెద్దగా, చిన్నదా, జీతం ఎక్కువ, తక్కువ అని ఆలోచించకుండా ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ ఉద్యోగాలలో చేరాలన్నారు. చదివి ఉద్యోగం చేయకుండా ఖాళీగా ఉండటం వారి జీవితాన్ని వారు నాశనం చేసుకోవడమే అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు ఉద్యోగాలు కల్పించడానికి కృషి చేస్తున్నయన్నారు. ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహణ ప్రభుత్వాల చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. నేడు ఈ ఉద్యోగ మేళాలో ఉద్యోగానికి ఎంపిక కాకపోతే నిరాశ చెందవద్దని మరోసారి ప్రయత్నించి ఉద్యోగం సాధించాలన్నారు. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ నేడు ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన అందరికి అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు లభించే ఎన్నో అవకాశాలు రాబోతున్నాయి అన్నారు. ఎంపికైన అభ్యర్థులందరూ ఉద్యోగాలలో చేరాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భారత దేశంలో యువతి, యువకుల శాతం ఎక్కువగా ఉందన్నారు. అందువల్ల నైపుణ్యం గల విద్యావంతుల కోసం ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూస్తున్నారన్నారు. నైపుణ్యం గల అభ్యర్థులకు ఉద్యోగాలకు లోటు లేదన్నారు.వివిధ రంగాలకు చెందిన 28 కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాలో 3000 ఉద్యోగాలకు గాను 2180 మంది రిజిస్టర్ చేసుకోగా నేడు 790 మంది వివిధ రంగాలలో ఉద్యోగాల ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగం రానివారు నిరాశపడకుండా మరోసారి ఉద్యోగ ప్రయత్నం చేయాలన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఆయా కంపెనీలలో ఉద్యోగాల్లో



చేరాలన్నారు. ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ వివిధ రంగాలకు చెందిన 28 కంపెనీల ద్వారా నేడు ఉద్యోగాలకు ఎంపికైన వారందరూ ఉద్యోగాలలో చేరి తమ ప్రతిభ ద్వారా మంచి స్థానాలకు చేరుకోవాలని అన్నారు. రాష్ట్ర పీఏసీ చైర్మన్, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలో ప్రస్తుతం ఉద్యోగ అవకాశాలు చాలా ఎక్కువగానే పరిస్థితికి చేరుకున్నామన్నారు మన యువత ఆంగ్లభాష పరిజ్ఞానం పెంచుకొని మంచి ఉద్యోగాలను స్థిరపడుతున్నారన్నారు. జీతం తక్కువ అనే భావన కలుగకుండా ఎంపికైన అభ్యర్థులు దూర ప్రాంతమైన ఉద్యోగాలలో చేరి మంచి ఉన్నత స్థానానికి చేరాలన్నారు. అనంతరం మెగా జాబ్ మేళాలో వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ ఎస్.ఆర్.కె నిశాంత్ వర్మ, ఏవో సిహెచ్ దిలీప్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ మురళీకృష్ణరాజు, డైరెక్టర్ జగపతి రాజు విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణం

### రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర నంది పత్రిక న్యూస్ నవంబర్ 29:** మడకశిర మండల మునిసిపాలిటీ పరిధిలోని సిద్ధగిరి గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కృష్ణమూర్తి పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని, మిగిలిన శేష జీవితం మనవడు మన్వారాలతో సుఖంగా ఆరోగ్యాన్ని చక్కగా చూసుకుంటూ జాగ్రత్తగా శేష జీవితం గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్, నరసింహ మూర్తి, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, ప్రధానోపాధ్యాయులు సునీత మేడం, బుళ్ళసముద్రం ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు పట్టణంలో ప్రైవేట్ హాస్టల్స్ ను తనిఖీ చేయాలి....

### మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో గారు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ హాస్టల్స్ ను తనిఖీ చేసి రద్దు చేయాలి...

**ప్రొద్దుటూరు నవంబర్ 29 నంది పత్రిక** రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోళ్ల జగన్ డిమాండ్... స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల నందు రాయలసీమ స్టూడెంట్స్ ఆర్ గణేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోళ్ల జగన్ మాట్లాడుతూ పొద్దుటూరు పట్టణంలోని యోగి వేమన ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఇలా రకరకాల కళాశాలలో చుట్టుపక్కల జిల్లాల నుంచి వచ్చి ఇక్కడ విద్యను అభ్యసిస్తూ ప్రొద్దుటూరు పట్టణంలోని రకరకాల ప్రైవేట్ హాస్టల్స్ నందు ఉంటూ విద్యార్థులు జీవనం సాగిస్తున్నారు ఇదే సాకుగా ప్రైవేట్ హాస్టల్స్ విద్యార్థుల దగ్గర వేలాది రూపాయలు వసూలు చేస్తూ వారికి మంచి ఫుడ్ పెట్టకుండా మెనూ పాటించకుండా సరైన వసతులు కల్పించకుండ నాసరికమైన ఫుడ్ ఏర్పాటు చేస్తూ ధనార్జన ధ్యేయంగా చేసుకొని లక్షల రూపాయలు దండుకుంటున్నారని వారు విమర్శించారు, మరి కొన్ని ప్రైవేట్ హాస్టల్స్ ఎటువంటి పర్మిషన్లు లేకుండా హాస్టల్స్ ఉండాల్సిన నిబంధనలు పాటించకుండా విచ్చలి విడిగా ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు దండుకుంటున్నారని వారు విమర్శించారు, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేట్ హాస్టల్స్ ను తక్షణమే మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో గారు ఫుడ్ ఇన్స్పెక్టర్ విజిట్ చేసి అక్కడి సమస్యలను గుర్తించి నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ప్రైవేట్ హాస్టల్స్ ను మూసివేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.....



## శ్రీమద్ భగవద్గీత గంటస్థతాత్పర్య సహిత పోటీలు








**నంద్యాల ప్రతినిధి. నవంబరు 29 . (నంది పత్రిక ):** నంద్యాలలోని శ్రీ రామచంద్ర మిషన్ ఆశ్రమం నందు శ్రీమద్ భగవద్గీత గంటస్థ తాత్పర్య సహిత పోటీలు నిర్వహించబడ్డాయి.నంద్యాల జిల్లాలోని పలు స్కూలు సుమారు 320 మంది పిల్లలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా దివి హైగ్రీవాచార్యులు రిటైర్డ్ జడ్జి శివప్రసాద్ గీతా లక్ష్మి డాక్టర్ రమణ మూర్తి , దత్తన్న మరియు వి రమేష్ వ్యవహరించారు.విజేతలకు విజేతలకు బహుమతులు అందజేశారు .నంద్యాల జిల్లా శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సుజల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు జూనియర్ విభాగంగా 6వ తరగతి నుంచి పదవ తరగతి వరకు సీనియర్ విభాగంగా పోటీలు జరిగాయి.ప్రోత్సాహక బహుమతులు 20 మంది విద్యార్థులకు హార్ట్ఫుల్నెస్ ఇన్స్టిట్యూట్ వారి గీతోపదేశం వర్క్ బుక్ ను బహుమతిగా ఇచ్చారు.అందరి పిల్లలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్మరియు పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ సెంటర్ కోఆర్డినేటర్ రాణి మరియు ఫైనాన్స్ కమిటీ మరియు వాలంటీర్ల సహకారంతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది మధ్యాహ్న భోజనాలందరూ ఆస్వాదించడం కూడా జరిగింది.తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం నవంబర్ 29(నంది పత్రిక)** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (29.11.2025) శ్రీనటరాజ కూచిపూడి నాట్య నిలయం, నరసరావుపేట, పల్నాడు జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, తాండవనృత్యకరి, ఓం నమశ్శివాయా, అఖిలాండేశ్వరి, శివపంచాక్షరి తదితర గీతాలకు శ్రీవల్లి, కార్తిక, నిత్య, గీతిక లేఖన, చరిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.




## ఆన్లైన్లో మహానందీశ్వర స్వామివారి సేవలు



**మహానంది, నవంబర్ 29 (నంది పత్రిక):–** మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆన్లైన్ ద్వారా సేవలు, వసతి గృహాలు, దర్శనం టికెట్లు బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు ఆలయ ఈఓ నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ భక్తులు ఆన్లైన్ ద్వారా బుకింగ్, రూమ్స్ బుకింగ్, మరియు ఆన్లైన్ అండ్ వాట్సాప్ ద్వారా సేవలు, ప్రసాదములు,దర్శనం టికెట్ బుకింగ్ కొరకు ఈ వెబ్సైట్ ద్వారా టికెట్ నమోదు చేసుకోవచ్చన్నారు. నమోదు చేసుకున్న భక్తుల ఆధార్ కార్డు, ఇతర వివరములు స్థానిక కౌంటర్ నందు పరిశీలించి భక్తులను దర్శనానికి అనుమతి ఇస్తారన్నారు.భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈవో తెలిపారు.

## పోటీలలో డబల్ క్రౌన్ విజేతగా నిలిచిన కర్నూలు జిల్లా జట్టు



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 29 నంది పత్రిక** ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలు శనివారం ముగిసాయి. అండర్ 17 బేస్ బాల్ లో కర్నూలు జిల్లా జట్టు బాలురు, బాలికల విభాగం ఇరువురు ప్రథమ స్థానంలో నిలిచి డబల్ క్రౌన్ సాధించినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్ర తెలిపారు. అలాగే బాలుర రెండవ స్థానంలో శ్రీకాకుళం, మూడో స్థానంలో విశాఖపట్నం బాలిక విభాగంలో రెండవ స్థానం కడప, మూడవ స్థానంలో విజయనగరం జట్టు నిలిచిందని నాగేంద్ర తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జనవరి నెలలో ఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ పోటీలలో 13 జిల్లాల నుండి 480 మంది క్రీడాకారులు ,100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్ లు, మేనేజర్లు పాల్గొన్నట్లు తెలిపారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**మహానంది, నవంబర్ 29 (నంది పత్రిక):–** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని అన్నారు. శనివారం మహానంది మండలంలోని శ్రీనగరం గ్రామంలో "రైతన్న మీకోసం" కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కంచర్ల శివ శంకర్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా బన్నూరు రామలింగారెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రైతుల కోసం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు సకాలంలో వారి ఖాతాలో జమ చేశారన్నారు.అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటూ కూటమి ప్రభుత్వం ఎల్లపుడు తోడుంటుందని తెలిపారు.ఈ సందర్భం గా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,ఏవో నాగేశ్వర్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, మండల జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై యువకుడు దస్తగిరి ఆత్మహత్య..



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 29 నంది పత్రిక** చాగలమర్రిలోని పెద్ద మకాణం వీధికి చెందిన షేక్ దస్తగిరి(26) అను యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ సురేష్ శనివారం తెలిపారు. మృతుడు దస్తగిరి చాగలమర్రిలోని ఓ చికెన్ సెంటర్లో పనిచేస్తూ జీవనం చేస్తుండేవాడని, గత రెండు సంవత్సరాల క్రితం వివాహం కూడా అయినట్లు వీరికి ఒక కుమార్తె ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. గత కొద్దికాలం నుంచి తరచూ భార్యతో గొడవ పడేవాడని మద్యానికి బానిసై తను ఉన్న మిద్దె పైన రేకుల షెడ్డులో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. తెల్లవారుజామున 5 గంటలకే లేచి చికెన్ దుకాణానికి వెళ్లేవాడని, శనివారం చికెన్ సెంటర్ నిర్వాహకులు ఇంటి వద్ద విచారించి రేకుల షెడ్డులో చూడగా ఉరివేసుకొని ఉండగా కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సురేష్ తెలిపారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మైనార్టీ కార్యదర్శి



**బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 29 :** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి జాకీర్ ఖాన్ శనివారం ఘనంగా సన్మానించారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలో ఉన్న పరమటూరు గ్రామంలో ఎమ్మెల్యే బుడ్డా పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి జాకీర్ ఖాన్ ఎమ్మెల్యేను సన్మానించారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ఎనలేని కృషి చేస్తున్నారని కీర్తించారు. భవిష్యత్తులో ప్రజలు మరో మారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్




**రాజుపాలెం మండలం నవంబర్ 29 నంది పత్రిక** కమిషనర్ విజయరామరాజు ఆదేశాల మేరకు టీచర్స్ కు రాజుపాలెం మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో క్రికెట్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ జరపడం జరిగింది. ఎంపికలకు రాజుపాలెం మండలం టీచర్స్ దాదాపు 25 మంది హాజరైనారు. అందులో ప్రతిభ గల టీచర్స్ ను 15 మందిని ఎంపిక చేయడం జరిగినది. అందులో కమిషనర్ గారి నామ్స్ ప్రకారం ఒక ఎంఈఓ, ఒక ఫిజికల్ డైరెక్టర్, ముగ్గురు లాంగ్వేజ్ పండిట్స్, నలుగురు నాన్ లాంగ్వేజ్ పండిట్స్ ఆరుగురు ఎస్ జి టి టీచర్స్ ను ఎంపిక చేయడం జరిగినది. ఈ ఎంపికలను పారదర్శకంగా సుబ్బయ్య, జయ కుమార్, జిలాని భాష ఫిజికల్ డైరెక్టర్లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ ఎంపికలను జిల్లా పరిషత్ హైస్కూల్ రాజుపాలెం ప్రధానోపాధ్యాయురాలు వసుంధర దేవి తొండలదిన్నె ప్రధానోపాధ్యాయుడు లక్ష్మి నారాయణ రెడ్డి మరియు ఎంఈఓ ప్రసాద్ పర్యవేక్షించారు. మండలంలో ఎంపికైన రాజుపాలెం మండల క్రికెట్ టీం రేపు నెల డిసెంబర్ 13 మరియు 14 తేదీలలో డివిజనల్ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని ఎంఈఓ ప్రసాదు తెలియజేశారు.

## పశువులు లేకున్నా పశువులు ఉన్నట్లు నాటకం ఆడుతున్న కడప జిల్లా పశుగణ అభివృద్ధి కమిటీ సభ్యులు

**కడప జిల్లా బ్యూరో నవంబర్ 29 నంది పత్రిక** పశువులు లేకున్నా పశువులు ఉన్నట్లు నాటకం ఆడుతున్న కడప జిల్లా పశుగణాభి వృద్ధి కమిటీ సభ్యులు పశుపోషణలో ఏమాత్రం అవగాహన అనుభవం లేని వ్యక్తులు కడప జిల్లా పశు గడాభివృద్ధి కమిటీలో కొనసాగుతూ జిల్లాలో తీవ్రంగా నష్టపోతున్నారు ఉమ్మడి జిల్లాలో ఉన్న ఉత్తమ పశు పోషకులను అధికారులు గుర్తించి వారిని ఒక కమిటీగా ఏర్పరిచి వారిలో ఒక సభ్యుడు ఎన్నుకున్న వ్యక్తి చైర్మన్ గా కొనసాగుతాడు అతనికి నెల వారి కొంత పారితోషకము మరియు వెహికల్ అలవెన్స్ ఉంటుంది ముఖ్యంగా వారి పనితీరు పశుపోషకులకు మరియు అధికారులకు మధ్య వారధిగా పనిచేసి జిల్లాకు మంచి పాలసార కలిగిన పశువుల వీర్యాన్ని సరఫరా చేపించాలి గర్భకోశ వ్యాధులకు చికిత్స శిబిరాలు మంచి దూడలు పుట్టిన రైతులకు పారితోషకాలు ఇవ్వాలి అంతేకాకుండా నేషనల్ ఆర్టిఫిషియల్ ఇన్సామినేషన్ ప్రోగ్రాం 2019 నుండి ఇప్పటివరకు దాదాపు మూడు లక్షల వీర్య డోసుల పశుపోషకులకు ఉచితంగా వేయవలసి ఉన్న పశు పోషకులు నుండి దూసుకు వంద రూపాయలు చొప్పున వసూలు చేసుకున్నారని పశు పోషకులు ఆరోపిస్తున్నారు కమిటీ మీద ఎంక్వయిరీ జరిపి వారి మీద చర్యలు తీసుకోవాలని కడప జిల్లా పశుపోషకులు కోరుకుంటున్నారు

## కార్మికులకు జీతాలు ఇవ్వలేము.. కానీ 40 లక్షలకు పైగా అక్రమ బిల్లులు.



**ఎన్నడు ఇలాంటి మున్సిపాలిటీ అధికారులను చూడలేదు.**

**మూడు నాలుగు నెలలైనా కార్మికులకు జీతాలు ఇవ్వలేదు.**

**ఫంక్షన్ హాల్ పూర్తయిన.. ప్రారంభోత్సవానికి అధికారులు నిర్లక్ష్యం.**

**అక్రమాలు నిలదీస్తామని కౌన్సిల్ సమావేశం కు హాజరు కాలేదు.. చైర్మన్ సుధాకర్ రెడ్డి.**

**కమిషనర్ గది ముందు బయటాయించి నిరసన తెలిపిన చైర్మన్ మరియు కౌన్సిలర్స్.**

**నందికొట్కూరు నవంబర్ 29(నందిపత్రిక )** నందికొట్కూరు పురపాలక పాలక వ్యవస్థ , మరియు అధికారుల పనితీరు అస్తవ్యస్తంగా ఉందని, కనీసం మున్సిపల్ కార్మికులకు మూడు నాలుగు నెలలైనా జీతాలు చెల్లించలేని దుస్థితి నెలకొందని, కానీ అధికారులు మాత్రం 50వేల బిల్లులోపు 40 లక్షల పైగానే బిల్లులు ఎలా పెట్టుకుంటున్నారు అర్థం కావడం లేదని , కమిషనర్ కార్యాలయంలో ఉండి కౌన్సిల్ సమావేశానికి కాకపోవడంపై మున్సిపాలిటీ అభివృద్ధికి పట్ల అధికారులకు ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని, మున్సిపాలిటీ నెలకు పది రోజులు అయిన రావడంలేదని ఇది ఇలా కొనసాగితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అభివృద్ధి ఎలా అంటూ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. శనివారం నందికొట్కూరు పురపాలక సాధారణ సమావేశం స్థానిక జై కిసాన్ పార్కులో చైర్మన్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభమై 12 గంటలైనా మున్సిపల్ కమిషనర్ రాకపోవడంతో అర్థంతరంగా సమావేశాన్ని ముగించి, చైర్మన్ మరియు పోస్టర్స్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం చైర్మన్ మరియు కౌన్సిలర్స్ కమిషనర్ బేబీ కౌన్సిల్ సమావేశానికి రాకపోవడంతో ఆమె కార్యాలయం ముందు నిరసనకు దిగారు. అనంతరం చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం నుండి అధికారుల తీరు, మున్సిపాలిటీ అభివృద్ధిలో అధికారుల నిర్లక్ష్యం, సమయ వేళలు పాటించని అధికారులు ఇలాంటి అధికారులను మునిపెన్నడుతాను మున్సిపాలిటీలో చూడలేదని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ పురపాలక సమావేశాలు ప్రజల ఆకాంక్ష మున్సిపాలిటీ అభివృద్ధికి వేదికగా నిలుస్తుందని, అలాంటి పురపాలక సమావేశానికి కమిషనర్ మరియు అధికారులు రాకపోవడం ఏమిటని అని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశం నందు విధుల పట్ల అధికారుల నిర్లక్ష్యం, బిల్లుల అక్రమాలపై నిలదీస్తామనే కారణంతోనే కమిషనర్ అధికారులు హాజరు



కాలేదంటూ ఆయన ఆరోపించారు. మున్సిపాలిటీలో జెసిబి టైర్ కొరకు పదివేల ఖర్చుకు గాను లక్షకు పైగానే ఖర్చు పెట్టడం ఏమిటని అధికారులను తన కార్యాలయం నందు చైర్మన్ నిలదీశారు. అదేవిధంగా పట్టణ సమీపంలోని ఆత్మకూరు రోడ్డు నందు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా 50 లక్షల లోపు బిల్లు పెట్టుకుంటూ ఎవరి అనుమతి లేకుండా 40 లక్షలకు పైగా బిల్లులు ఎలా అంటూ నిలదీశారు. వీటి అక్రమాలపై జిల్లా, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే జయసూర్య తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.

**విధులకు సక్రమంగా హాజరు కాని డి ఈ పై చర్యలు తీసుకోవాలి : కౌన్సిలర్స్ నిరసన.** మున్సిపల్ డిఈ నాసిర్ విధులకు గైరాజర్ కావడంపై నిరసన తెలుపుతూ అధికారుల తీరును వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చాంద్బాషా, రావుఫ్, లాలూ ప్రసాద్, కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ గఫార్, సురేష్, మహిళా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## విధులకు సక్రమంగా హాజరు కాని డి ఈ పై చర్యలు తీసుకోవాలి : కౌన్సిలర్స్ నిరసన.




**నందికొట్కూరు నవంబర్ 29( నంది పత్రిక)** మున్సిపల్ డిఈ నాసిర్ విధులకు గైరాజర్ కావడంపై నిరసన తెలుపుతూ అధికారుల తీరును కౌన్సిలర్స్ నిరసన తెలుపుతూ శనివారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్స్ మందాడివాణి,చాంద్బాషా, రావుఫ్, లాలూ ప్రసాద్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ కమిషనర్ మరియు డి ఈ, ఏ ఈ,లు చాలా కీలకమని వారు పేర్కొన్నారు. అందులో డిఇ నెలలో పది రోజులు కూడా విధులకు హాజరు కాకపోతే ఎలా అంటూ వారు ప్రశ్నించారు. డిఈ నాసిర్ ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో ఎవరికి తెలియదన్నారు. ఇలాంటి అధికారితో ఎలా మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని వారు మండిపడ్డారు. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మున్సిపల్ డి ఈ పై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## నేడు పేలుబండలో కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం చేయండి

### మండల కన్వీనర్ త్రిలోక్నాథ్



**అమరాపురం నంది పత్రిక న్యూస్ నవంబర్ 29:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప నాయకత్వంలో నేడు అనగా ఆదివారము ఉదయం 11 గంటలకు అమరాపురం మండలం శివరం పంచాయతీ పరిధి పేలుబండ గ్రామంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని నిరసన తెలియజేస్తూ మరియు కోటి సంతకాల సేకరించడం జరుగుతుందని వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గంలోని ఎస్సీ ఎస్టీ అనుబంధ విభాగం అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు వార్డు సభ్యులు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ లు నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆషికాష్ కంపెనీ తయారు చేసే స్లీప్ వెల్ బ్రాండ్ అగరు బత్తిలను ప్రజలు వాడరాదు.

**మేపర్ ఫ్లూత్రిన్ అనే ప్రాణాంతకమైన పురుగుమందు అవశేషాలు ఉన్నట్లు ల్యాబ్ ద్వారా నిర్ధారణ.**

**ముద్దనూరు మండలంలోని పలు సూపర్ మర్కెట్స్ మరియు ఏజెన్సీ లను ఆకస్మిక తనిఖీ చేసిన నాణ్యత ప్రమాణాల అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**



**ముద్దనూరు నవంబర్ 29 నంది పత్రిక** ముద్దనూరు పట్టణంలో ఉన్న పలు సూపర్ మార్కెట్లలో మరియు ఏజెన్సీల ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి మరియు నాణ్యత ప్రమాణాల అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఇందులో భాగంగా ఆయా దుకాణాలలో ఆషికాష్ కంపెనీ తయారు చేసే స్లీప్ వెల్ అగరు బత్తులు అమ్మకాలు మరియు వాటి నిల్వలు గురించి తనిఖీలు నిర్వహించడం జరిగింది ఆశిష్ కంపెనీ స్లీప్ వెల్ అగరు బత్తులు లేనట్లుగా నిర్ధారుచుకున్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఆషికాష్ కంపెనీ స్లీప్ వెల్ అగరు బత్తుల లో ప్రాణాంతకమైన మేపర్ ఫ్లూత్రిన్ అనే పురుగు ముందు అవశేషాలు ఉన్నట్లుగా ల్యాబ్ ద్వారా నిర్ధారణ అయిందని కావున ప్రజలు దోమల నివారణకు గాను ఈ కంపెనీకి సంబంధించిన అగరు బత్తులను (లావెండర్ ఆహ్లాదకరమైన ధూపం కర్రలు) వాడరాదని తద్వారా శ్వాస కోస వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చివరిగా ప్రాణానికి ముప్పు వాటిల్లుతుందని కావున పట్టణంలో ఉన్న ప్రజలు దీని బారిన పడకూడదని ఆయన ప్రజలను ఉద్దేశించి తెలిపారు . అదేవిధంగా సూపర్ మార్కెట్ దుకాణదారులను ఏజెన్సీ ల నిర్వాహకులు ఇటువంటి అగరు బత్తులను అమ్మరాదని అమ్మినట్లయితే క్రిమి సంహారక చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని సూపర్ మార్కెట్ దుకాణదారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిబ్బంది సందీప్,రామ సుధ పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక ) నవంబర్ 29 :** కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రకృతి వ్యవసాయాన్ని సాగు చేస్తున్న రైతుల ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను రైతు సాధికారిక సంస్థ ఏపీ ప్రకృతి వ్యవసాయ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ శనివారం పరిశీలించారు. రైతుల ప్రకృతి వ్యవసాయం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తులు వినియోగం పెరగాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం రైతు సాధికార సంస్థల ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.



# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్నిపురస్కరించుకొని క్రీడల పోటీలు నిర్వహణ...

**దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి దివ్యాంగుల సంఘాల ఏర్పాటు.**

**దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.**

**డిఆర్డిఏ శ్రీనివాస్**

**దివ్యాంగులకు మనో ఉల్లాసం మరియు ఆత్మస్థైర్యం కల్పించడం కోసమే ఈ క్రీడా పోటీలు.**

**దివ్యాంగులు అధిక సంఖ్యలో క్రీడల్లో పాల్గొనాలి.**

**జిల్లా సంక్షేమ అధికారి తుల రవి**



**ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 29, ( నంది పత్రిక )** జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు %ఒ% ట్రాన్స్ జెండర్ల సాధికారత సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్నిపురస్కరించుకొని దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా తుల రవి మాట్లాడుతూ దివ్యాంగులకు మనో ఉల్లాసం మరియు ఆత్మస్థైర్యం కల్పించడం కోసమే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, దివ్యాంగులు అధిక సంఖ్యలో ఈ క్రీడల్లో పాల్గొని జిల్లా స్థాయిలో నైపుణ్యం చూపాలని, జిల్లాలో ప్రతిభ చూపిన వారిని హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జిల్లా తరపున పంపించడం జరుగుతుందని కావున దివ్యాంగులు ఉత్సాహంగా ఈ క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి ఆర్ డి ఎ డీపీఎం భవానీ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం డి ఆర్ డి ఎ ద్వారా ఎన్నో సేవలు అందించడం జరుగుతుందని, దివ్యాంగుల సంఘాలు ఏర్పాటు చేసి వారికి ఆర్థిక స్వావలంబన కల్పించడం జరుగుతుందని, కావున దివ్యాంగులు సంఘటితంగా సంఘాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని తెలిపారు. అనంతరం డి ఆర్ డి ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లా సంక్షేమాధికారి సహకారంతో ఈ క్రీడలను విజయవంతంగా నిర్వహించడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ వర్గాల్లో ఐక్యత కోసం ముఖ్యంగా 18 సం.ల వయస్సులోపు ఉన్న కిశోర బాలికలు, 60 సం.ల పైబడిన వయస్సున్న వృద్ధులను అలాగే దివ్యాంగులను సంఘటితం చేసి వారు ఒక వేదిక వద్ద చేరి వారి సమస్యలను చర్చించుకోవడం కోసం, అలాగే వారిలో ఆర్థిక క్రమ శిక్షణ పెంపొందించి వారిని సాధికారత వైపు నడిపించడం కోసం డి ఆర్ డి ఎ ద్వారా క్షేత్రస్థాయిలో నూతన సంఘాలు ఏర్పడే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుందని కావున ఈ అవకాశాన్నివినియోగించుకోవాలని దివ్యాంగులకు సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులకు ములుగు జిల్లాలో ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో దివ్యాంగులకు ప్రత్యేకంగా చికిత్సా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ కేంద్రాల్లో స్పీచ్ థెరపీ, ఫిజియో థెరపీ, ప్రత్యేక కౌన్సిలింగ్ సేవలు అందించడం జరుగుతుంది కావున జిల్లాలో ఉన్న దివ్యాంగులు ఆయా చికిత్సా కేంద్రాలను సందర్శించి ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి క్షేత్రస్థాయిలో డి ఆర్ డి ఎ నుండి సీసీ లు, డబ్ల్యు సి డి డబ్ల్యు సి డి %ఒ% ఎస్సీ శాఖ సిబ్బందిని దివ్యాంగులను జిల్లా కేంద్రానికి తరలించినందుకు %ఒ% విజయవంతంగా ఈ కార్యక్రమానికి వారిని అభినందించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి తుల రవి తో కలిసి డి ఆర్ డి ఓ శ్రీనివాస్ జెండా ఊపి దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించడం బరిగింది.క్యారమ్, చెస్, జావెలిన్ త్రో, 100 మీటర్ల రన్నింగ్, షార్ట్ పుట్ తదితర ఈవెంట్లలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్, జిల్లా నాయకులు మాణిక్యం మరియు దివ్యాంగుల సంక్షేమ సంఘం నుండి విచ్చేసిన సభ్యులు, దివ్యాంగుల విభాగం ఇన్చార్జ్ %ఒ% సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, డీసీపీవో జె. ఓంకార్, ఎఫ్ ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి హెచ్ ఏ డబ్ల్యు డీఎంసీ రమాదేవి, సఖి ( సి ఎ) లావణ్య, సి హెచ్ ఎల్ కోఆర్డినేటర్ ఏ. నరేష్, డి సి పి యు, సిహెచ్ఎల్ , సఖి, డి హెచ్ ఈ డబ్ల్యు మరియు డిఆర్డిఏ విభాగాల సిబ్బంది, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజు నామినేషన్ల జోరు.

**ముగిసిన మొదటి విడత నామినేషన్ల పర్వం.**







**కేసముద్రం, నవంబర్ 29(నంది పత్రిక):** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం శనివారంతో ముగిసింది. చివరి రోజు సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల జోరు కనిపించింది. రెండు రోజులుగా మందకొడిగా సాగిన నామినేషన్ల ప్రక్రియ చివరి రోజు ఊపందుకుంది. శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రాల్లో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీచేసి నామినేషన్లను అధికారులు స్వీకరించారు. సర్పంచ్ స్థానాలకు ఒకే ఒక నామినేషన్ దాఖలైన గ్రామపంచాయతీలో సర్పంచ్ స్థానం ఏకగ్రీవం కానుంది. నామినేషన్ల ఘట్టం ముగియడంతో ఆదివారం నుండి నామినేషన్ల ఉపసంహరణ వరకు బుజ్జగింపులు కొనసాగనున్నాయి. ఈసారి నామినేషన్ వేసే అభ్యర్థులకు ప్రత్యేక బ్యాంకు ఖాతా ఉండాలనే నిబంధనలో కొంత సడలింపును అధికారులు కల్పించారు. గడువు ముగిసిన నామినేషన్ వేసే అభ్యర్థులు, మద్దతు దారులతో నామినేషన్ కేంద్రాలు నిండిపోయాయి. పూర్తి నామినేషన్ వివరాలు తెలియాల్సి ఉంది.

# మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవల కొరకు సమీక్ష సమావేశం

**ఉమ్మడి వరంగల్ జిల్లా భద్రాది కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం**

**డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీందర్ నాయక్**



**ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 29, ( నంది పత్రిక )** ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రాబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర 2026 కు జాతరకు వచ్చే భక్తజనులకు మెరుగైన వైద్య సేవలు నిమిత్తము ఉమ్మడి వరంగల్ జిల్లా భద్రాది కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీనీ ఉచిత వైద్య శిబిరాల ముందస్తు ప్రణాళికల ఏర్పాటుకు జరిగిన సమీక్ష సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ, వచ్చే శ్రీ సమ్మక్క సారమ్మ జాతరకు వచ్చే భక్త మహా జనులకు మెరుగైన వైద్య సేవల నిమిత్తము ,జాతరలో పనిచేసే వైద్య ఆరోగ్య సిబ్బంది ఒత్తిడికి లోను కాకుండా డ్యూటీని ఓన్ చేసుకోవాలని సేవలు అందించినప్పుడే, మెరుగైన వైద్య సేవలు అందించవచ్చునని, ఈ జాతరలో మెరుగైన వైద్య సేవలకు కొరకు నిపుణులైన డాక్టర్లను ఎంజీఎం వరంగల్ , భూపాలపల్లి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మరియు ములుగు జనరల్ హాస్పిటల్ నుండి డిప్యూట్ చేసుకుంటున్నామని , డిసెంబర్ 25వ తేదీ నుండి వచ్చే ఫిబ్రవరి 10వ తేదీ వరకు మేడారానికి వచ్చే భక్తులకు వైద్య సేవలు పరంగా ఎటువంటి ఇబ్బందులు గురికాకుండా ఉచిత వైద్య శిబిరాలనునిర్వహిస్తున్నామనిడిసెంబర్ 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు రోజుకు మూడు(3) క్యాంపులు, జనవరి ఒకటవ తేదీ నుండి 18 తేదీ వరకు రోజుకు 10 ఉచిత వైద్య శిబిరాలను మరియు 19వ తేదీ నుండి నుండి 27 తేదీ వరకు రోజుకు 20 ఉచిత వైద్య శిబిరాలను 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు రోజుకు 72 క్యాంపులు చొప్పున మరియు ఫిబ్రవరి 1వ తేదీ నుండి పదవ తేదీ వరకు జాతర తదనంతర క్యాంపులనునిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ఉచిత వైద్య శిబిరాలలో 340 రకాల మందులను ,సర్జికల్ పరికరాలను సమకూర్చుకుంటున్నామని , దీనితో పాటు 19: 108 అంబులెన్సును మరియు 40 బైక్ అంబులెన్సును ఉపయోగించుకుంటున్నామని, ఫస్ట్ రిఫెరల్ సర్వీసుల కొరకై తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సెకండ్ రిఫరల్ సేవలకై జి. జి. హెచ్ ఏటూరు నాగారం మరియు ములుగును, టీరిషరి వైద్య సేవలకు ఎంజీఎం వరంగల్ ను ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. నిపుణులైన వైద్యులు, వైద్యాధికారులు, ప్యారా మెడికల్ సిబ్బంది రాపిడ్ రెస్పాన్స్ టీములు మరియు సపోర్టింగ్ సిబ్బందిని జాతరకు డిప్యూటీ కొరకై ముందస్తుగానే సంబంధిత శాఖల ఉన్నత అధికారులకు లెటర్లను పంపిస్తున్నామని, జాతరలో ఉత్తమ సేవలు అందించడానికి డిప్యూటీ సిబ్బందికి సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జూమ్ మీటింగ్లు నిర్వహించాలని ఉమ్మడి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయం చేసుకొని పనిచేస్తారని తెలిపారు. ఇంటర్ డిపార్ట్మెంటల్ సమన్వయము ఔషధాల నిల్వలు వ్యాధి పర్యవేక్షణ వ్యవస్థను బలవపితం పై కూడా దృష్టిని పెట్టాలని శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ గోపాల్ రావు, డాక్టర్ అప్పయ్య డాక్టర్ సాంబశివరావు డాక్టర్ మధుసూదన్ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ రవి రాథోడ్ డాక్టర్ ప్రసాద్ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ విపిన్ కుమార్ డాక్టర్ క్రాంతి కుమార్ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ శ్రీకాంత్ ఏమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు ప్రసాద్ వెంకటపతి రాజు మానిటరింగ్సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి సురేష్ బాబు భూపాల్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బిఎస్కె డాక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాట్రపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామం చేయడమే లక్ష్యం.

**సర్పంచ్ అభ్యర్థి గడ్డం నాగార్జున**



**కేసముద్రం, నవంబర్ 29(నంది పత్రిక):** మండలంలోని కాట్రపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి గడ్డం నాగార్జున తెలిపారు. కాట్రపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అభ్యర్థి గా శనివారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గడ్డం నాగార్జున మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలలో 20 సంవత్సరాల నుండి అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన అనుభవం, తెలంగాణ ఉద్యమంలో అనేక ఉద్యమాలు చేసి కాకతీయ యూనివర్సిటీ కేంద్రంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు వరకు జైలుకు సైతం లెక్కచేయకుండా పోరాడి కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం. ప్రస్తుతం అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నానని ఎన్ని ప్రభుత్వాలు మారిన కాట్రపల్లి గ్రామం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాట్రపల్లి గ్రామ ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, అభివృద్ధి పరంగా వెనుకబడి పోయారని తెలిపారు. కాట్రపల్లి గ్రామంలో యువత, నిరుద్యోగం పెరిగి యువత అందరూ నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాట్రపల్లి సర్పంచ్ గా ఒకసారి అవకాశం ఇవ్వాలని, కాట్రపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

# ఆళ్ల గడ్డ లో సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ బొమ్మలు పరిశీలన

**7000 కోయ ల మూల బొమ్మలు వంశ చరిత్ర తో గుడి నిర్మాణం అవుతుంది**

**తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్**



**ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 29( నంది పత్రిక):** గత 70 రోజులుగా సమ్మక్క సారలక్క ల ఆర్కియాలజీ పరిశోధన బృందం శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర నూతన గద్దెల పునరాభివృద్ధిలో ప్రభుత్వంతో భాగస్వామ్యం అయి కోయల చారిత్రక మూలాలు సంస్కృతి సాంప్రదాయాలు జీవన విధానం ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు గొట్టు గోత్రాలపై పని చేస్తుంది. 7000 బొమ్మలతో సమ్మక్క సారలమ్మల నూతన గద్దెల ప్రాంగణ అభివృద్ధి జరుగుతుంది 3 నుండి 7 గొట్ల సంస్కృతి వంశ వృక్షాలు చెట్లు జంతువులు పక్షులు పకృతి దైవాలు రాజరిక చరిత్ర తో గుడి అభివృద్ధి జరుగుతుంది అని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ పరిశోధన కేంద్రం ఫౌండర్ డా.మైపతి అరుణ్ కుమార్ అన్నారు 9 ఆర్చి లు సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజు గద్దెల పై 32 పిల్లర్ లు వస్తున్నాయి అన్నారు. 29 ప్రహరీ ప్యానెల్స్ పై కోయ ల బొమ్మలు వస్తున్నాయి అన్నారు .ఈ బొమ్మల యొక్క జీవన శైలి పూర్వ బొమ్మల కూర్పు పడిగ తాళ పత్రం బొమ్మలలో లిపి చాల సూక్ష్మ స్థాయి లో ఉన్నందున పరిశోధన బృందం పగలు అనక రాత్రి అనక కృషి చేస్తునారు అని అన్నారు మా బృందం ఆళ్ల గడ్డ శిల్పి దగ్గర ఉండి నిత్యం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. అంగరంగ వైభవంగా జాతర ముందే డిసెంబర్ 24 వరకు ఈ గుడి భక్తులకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. గ్రానైట్ రాయి కనుక పని మొత్తం ఇక్కడే నడుస్తుంది అని కేవలం అక్కడ నిలపెట్టం మాత్రమే అన్నారు. అందుతుందా లేదా అనేది కొంత అనుమానం ఉన్నపటి ఎటువంటి అనుమానం అవసరం లేదు అంత సమ్మక్క తల్లి ఆజ్ఞ ప్రకారమే జరుగుతుంది అని సకాలం లో గుడి నిర్మాణం పూర్తి అవుతుంది అని అన్నారు.ఈ పరిశోధన టీం లో కొర్ని బేల్లి వినయ్, లక్ష్మణ్ కోరం, గొంది రాకేష్ బోధ శివ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 29( నంది పత్రిక )** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల పదవులను వేలం వేయడం వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికలుప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించడం రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో నామినేషన్ సమయంలో బెదిరింపులు, దౌర్జన్యం, లంచాలు, సర్పంచ్/వార్డు పదవులకు ఏకగ్రీవాలకు వేలం వంటి అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 171-ఏ ప్రకారం ఎన్నికలలో అక్రమ ప్రవర్తనలు, సెక్షన్ 171-బి ప్రకారం లంచగొండితనం, సెక్షన్ 171-సి ప్రకారం ఓటర్లపై అనుచిత ప్రభావం లేదా బెదిరింపులు ఎన్నికల నేరాలుగా పరిగణించ బడతాయని తెలిపారు. వీటికి సెక్షన్ 171- ఈ మరియు 171- ఎఫ్ ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు, అలాగే అనైతిక చర్యలకు పాల్పడిన వారు ఆరు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులు అవుతారని తెలిపారు. పదవులను వేలం వేయడం, లంచగొండితనం, అనుచిత ప్రభావం వంటి ఎవరైనా నామినేషన్ లేదా ఉపసంహరణ సమయంలో అడ్డంకులు సృష్టించినా, బెదిరింపులు చేసినా, డబ్బు లేదా ఇతర ప్రలోభాలకు గురిచేసిన లేదా పదవులను వేలం వేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలియజేశారు. అలాగే సంబంధిత ఎన్నికల అధికారులు ఇలాంటి చర్యలపై నిఘా ఉంచాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు భయపడకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్నూరు కాపు సంఘం కన్వీనర్





**ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 29( నంది పత్రిక )** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శనివారం జరిగిన వివాహ మహోత్సవ రిసెప్షన్ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పుర ప్రముఖులు వ్యాపార వేత్త కూసం సాంబశివరావు పటేల్ దంపతుల కుమారుడు వరుడు చిరంజీవి కూసం మహేష్, వధువు చి. ల. సౌ.ప్రియాంక నూతన వధూవరులను మున్నూరు కాపు సంఘం డివిజన్ కన్వినర్ ధనపనేని వెంకటేశ్వర్లు పటేల్, వెంకటాపురం పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, ములుగు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మన్యం సునీల్, పిల్లారి శెట్టి మురళి నాయుడు, గోవింద్, న్యాయవాది, వ్యాపారవేత్త గుర్రం పుల్లారావు ఇంకా పలువురు ప్రముఖులు రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం.



**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు.**

**ములుగు జిల్లా బ్యూరో, నవంబర్ 29 ( నంది పత్రిక )** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.

ప్రతి మండలంలోని గ్రామ పంచాయతీ లను క్లస్టర్లను ఏర్పాటు చేసి ఒక రిటర్నింగ్ అధికారినీ, సహాయ రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారుల కర దీపికలో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నామినేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టి పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్ ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com